# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..


27.11.2025
గురువారం Thursday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 152
పేజీలు : 8
Pages : 8
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana









## పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్ ఖాన్ హత్య!

- ఆఫ్ఘన్ మీడియా సంచలన ప్రకటన
- ఆరోపణలను ఖండించిన పాకిస్తాన్

04



# కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం

దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు

### 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం

- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్



"దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు ప్రకటించారు."

**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది.

మిగతా 4 లో

## అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

- చైనా మాటలు ఎన్నటికీ లెక్కచేయం
- చైనా రెచ్చగొట్టే ప్రకటన మానుకోవాలి
- భవిష్యత్తులో దీనికి పరిణామాలు తప్పవు
- విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడి

04

## జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

### వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ

- అభినందనలు తెలియచేసిన సీఎం రేవంత్



**హైదరాబాద్, నవంబర్ 26:** తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో ాజూర్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (MRO)సెంటర్ అని తెలిపారు. రూ. 1,300

మిగతా 2 లో



- విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు
- 30 వరకు నామినల్ రోల్స్‌లో తప్పులు సరిచేసుకునే అవకాశం
- తల్లిదండ్రులకు మెసేజ్ అలర్ట్..

2



### రవి సినిమాలు పైరసీ చేయలేదు

- ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!
- విచారణలో కీలక విషయాలు వెల్లడి

02



### జనాభా లెక్కలకు భిన్నంగా రిజర్వేషన్లు

02

- హైకోర్టులో కేసు దాఖలు
- విచారణ రేపటికి వాయిదా

## ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడి అరెస్ట్

04



షోయెబ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు

## తొలి ఏకగ్రీవ ఎన్నిక

02





### వాయుగుండంగా అల్పపీడనం

- పశ్చిమ-వాయువ్య దిశగా పయనం
- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన

02

# అవినీతి అనకొండ రేవంత్

- మున్సిపాలిటీల విలీనం దారుణం
- మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్

భూములు ప్రజల సొత్తని.. అబ్బ సొత్తు అన్నట్టు, నీ అత్త సొమ్ము అన్నట్టు' దానం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో మాల్స్, అపార్ట్‌మెంట్లు కట్టుకోవడానికి వీలుగా వేల కోట్ల రూపాయలు ఆయన అనుయాయులు సంపాదించుకునేందుకు వీలుగా హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీని తీసుకువచ్చారని కేటీఆర్ విమర్శించారు.

03







# రాయితీలు ఇవ్వడమేంటి?

### భయాన్ని బలహీనపరుస్తున్నారు.. రాయితీలు సరికాదు

- ట్రాఫిక్ క్రమశిక్షణరాహిత్యాన్ని పెంచుతుంది
- ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం

03



## సర్వీస్ రివాల్వర్ అమ్మేసిన ఎస్ఐ!

- అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు
- అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఘటన

03

## నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం

ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచన

03

## కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

02





# తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు

**సిరిసిల్ల, నవంబర్ 26:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునే తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు అయింది. రుద్రంగి మండలంలోని రూపులాతండాలో సర్పంచ్ పదవికి జవహర్ లాల్ నాయక్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ఏకగ్రీవ నిర్ణయానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి మద్దతు తెలపడంతో పోటీ అవసరమే లేకుండా పోయింది. జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపికైన వెంటనే తండా అంతటా టపాసులు కాల్చి వేడుకలు జరుపుకున్నారు.గ్రామస్థులంతా కలిసి సంబరాలు చేసుకుంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. తన విజయంపై స్పందించిన సర్పంచ్ జవహర్ లాల్ నాయక్.. గ్రామ ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పంచాయతీ పరిధిలో అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తండా అభివృద్ధి, ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల, ప్రజల కోరికలను నెరవేర్చడం తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

# బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరలో కార్యరూపం

## హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్



**హైదరాబాద్, నవంబర్ 25:** చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

## పశ్చిమ-వాయువ్య దిశగా పయనం ● తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన

**హైదరాబాద్, నవంబర్ 26:** తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక-నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది. రేపటి నుంచి మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లినవారు వెంటనే తిరిగి ఒడ్డుకి రావాలని సూచించింది. వాతావరణ ప్రభావంతో నవంబర్ 29 - డిసెంబర్ 2 వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయంది. రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలంది.



# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

మొదటి పేజీ తరువాయి

కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు.భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర



విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# రవి సినిమాలు పైరసీ చేయలేదు

## ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!

## విచారణలో కీలక విషయాలు వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 25:** తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త



సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు.ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి. లక్ష వ్యూవర్స్‌కు ఇంత మొత్తంలో డబ్బు చెల్లించేలా ముందుగానే మాట్లాడుకునేవాడు. అలా ఆయా కంపెనీల నుంచి వచ్చిన డబ్బును ఇండియాలో తన బ్యాంక్ అకౌంట్‌కు మళ్లించేవాడు. అలా వచ్చిన డబ్బును వచ్చినట్లు మంచినీళ్లలా విదేశీ పర్యటనల కోసం ఖర్చు చేసేవాడట. ఇలా పైరసీ సినిమాలు మాత్రమే కొనలేదుకానీ, మిగతా చట్టవిరుద్ధమైన గేమింగ్ యాప్ ప్రమోషన్‌లతో కోట్లు దండుకోవడం నిందితుడి కొంపముంచింది.

# జనాభా లెక్కలకు భిన్నంగా రిజర్వేషన్లు

## హైకోర్టులో కేసు దాఖలు

**హైదరాబాద్, నవంబర్ 26 :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జీవోకు విరుద్ధంగా రిజర్వేషన్లు కేటాయిస్తున్నారంటూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వేర్వేరుగా దాఖలైన 9 పిటిషన్లపై జస్టిస్ టి.మాధవి దేవి విచారణ చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు 17 శాతానికి మించడంలేదని సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచి ఆగమయ్య పిటిషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలుండగా.. 117 సర్పంచి స్థానాలను మాత్రమే బీసీలకు కేటాయించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గెజిట్ 43ను జారీ చేశారని వాదించారు. దీని ప్రకారం బీసీ రిజర్వేషన్లు 19శాతం మాత్రమే ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు బీసీ రిజర్వేషన్లు 17శాతం మాత్రమే ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 46కు విరుద్ధంగా ఈ రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి.. రిజర్వేషన్లు మళ్లీ కేటాయించాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వెల్దండ మండలం తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై మరో పిటిషన్ దాఖలైంది. గ్రామంలో 8 వార్డులుండగా అన్నింటినీ ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారని.. బీసీ జనాభా ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పటికీ అధికారులు పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచుల రిజర్వేషన్లు కేటాయించినట్లు స్పెషల్ జీపీ రాహుల్ రెడ్డి కోర్టుకు తెలిపారు. రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లు మారుతూ వస్తాయని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. 2011 జనాభా గణనలో తప్పులున్నట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తున్నారని.. దీనికి కేంద్రమే సమాధానం చెప్పాల్సి ఉందని రాహుల్ రెడ్డి వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

# ఫిబ్రవరి 25 నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

- విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు
- 30 వరకు నామినల్ రోల్స్‌లో తప్పులు సరిచేసుకునే అవకాశం
- తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు
- విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు



**హైదరాబాద్, నవంబర్ 26:** తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ బోర్డు పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో, ప్రతీ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, విద్యా సంబంధిత వివరాలు తప్పుగా నమోదు కావడం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు వంటి కీలక అంశాల్లో తేడాలు రావడం వల్ల పరీక్ష సమయాన విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు. గతంలో పరీక్ష కేంద్రాల్లోనే విద్యార్థులు ఓఎంఆర్ పత్రాల్లో తప్పులు సవరించుకునే అవకాశం ఉండేది. చాలా సందర్భాల్లో తెలుగు స్థానంలో హిందీ ముద్రించబడడం, గ్రూప్ మారడం, తల్లిదండ్రుల పేర్లు తప్పుగా రావడం వంటి సమస్యల్ని అప్పటికప్పుడు సరిచేసుకునే అవకాశం ఉండేది. అయితే ఈసారి పరీక్ష కేంద్రాల్లో అలాంటి అవకాశం ఉండదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీనికి బదులుగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షలకు ముందుగానే వివరాల సవరణకు అవకాశం కల్పించనుంది. ఇందుకోసం డీఐఈవోలకు మరియు కాలేజీ ప్రిన్సిపాళ్లకు బోర్డు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి కాలేజీ ప్రిన్సిపాళ్లు నామినల్ రోల్స్‌ను చూపించి, అందులో ఉన్న అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా కాలేజీలకు పిలిపించి వివరాలను క్రాస్ చెక్ చేయించి సంతకాలు తీసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ ద్వారా ఓఎంఆర్ పత్రాల్లో వచ్చే పొరపాట్లను ముందుగానే పూర్తిగా నివారించవచ్చని బోర్డు భావిస్తోంది. అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ఫీజులు, గడువులు, నామినల్ రోల్స్ పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపించాలనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థులకు నవంబర్ 30 వరకు తమ నామినల్ రోల్స్‌లో ఉన్న పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించింది. ఫీజు గడువు ముగిసిన తరువాత కూడా మరోసారి సవరణ అవకాశం ఇవ్వనున్నట్లు బోర్డు తెలిపింది. ప్రస్తుతం 92!! మంది విద్యార్థులు ఇప్పటికే పరీక్ష ఫీజులు చెల్లించడంతో, వివరాల ధృవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధంగా, ఇంటర్ బోర్డు విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా సరిచేసుకునే అవకాశం అందించి, పరీక్షల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే నివారించడానికి చర్యలు చేపట్టింది.

# అవినీతి అనకొండ సీఎం రేవంత్

- మున్సిపాలిటీల విలీనం దారుణం
- మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్



**వరంగల్, నవంబర్ 26:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు.'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూములిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి,అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపించారు. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమిటంటే..రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు' అంటూ ధ్వజమెత్తారు.

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, నవంబర్ 26:** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు.21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు. ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తన ఆరోపణలపై స్పందించి.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంచి ఒరవడికి శ్రీకారం చుట్టారని అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆక్రమించిన భూమి తనకెందుకని ప్రశ్నించారు. ఆ భూమిని ప్రజలకు ఇస్తే సరిపోతుందని కవిత తెలిపారు.

# నేటితో ముగియనున్న జేఈఈ మెయిన్ తొలి విడత రిజిస్ట్రేషన్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జేఈఈ (మెయిన్-2026 తొలి విడత ఆన్‌లైన్ రిజిస్ట్రే షన్లు నేటితో ముగియనున్నాయి. నవంబర్ 27 రాత్రి 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అదేరోజు రాత్రి 11:50 గంటల్లోగా ఆన్‌లైన్ ఫీజు చెల్లింపులకు అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే డిసెంబర్ 1 నుంచి 2వ తేదీ రాత్రి 11.50 వరకు సవరించుకునేందుకు అవకాశం కల్పించింది. జేఈఈ మెయిన్ మొదటి విడుత పరీక్ష రోజుకు రెండు సెషన్లలో జనవరి 21 నుంచి 30 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఆయా తేదీల్లో ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. ఇందులో వచ్చిన స్కోర్ ఆధారంగా ఎన్ఐటీ, ఐఐటీ, జీఎఫ్‌టీఐ వంటి ప్రతిష్టాత్మక ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ ఇన్‌స్టిట్యూట్లలో ప్రవేశాలు కల్పిస్తారు. జేఈఈ మెయిన్ పరీక్షలను మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తుంది. తెలుగు, ఇంగ్లిష్ సహా హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతి, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, ఉర్దూ భాషల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. మొదటి సెషన్‌లో పరీక్షలు రాసిన విద్యార్థులు రెండో సెషన్ పరీక్షలు కూడా రాయవచ్చు. రెండింటిలో బెస్ట్ ర్యాంకును అంతిమంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఇక జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్‌లో జరగనున్నాయి. పరీక్షకు వారం ముందు అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్ ఫలితాలు ఫిబ్రవరి 12న విడుదలకానున్నాయి.



# సర్వీస్ రివాల్వర్ అమ్మేసిన ఎస్ఐ!

**అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు**

**అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఘటన**

**హైదరాబాద్, నవంబర్ 25:** ఇటీవల ఓ పోలీస్ నిందితుడ్ని వదిలిపెట్టేందుకు అతడి వద్ద నుంచి ఏకంగా రూ.2 కోట్లు తీసుకోవడం దుమారం రేపింది. తాజాగా మరో పోలీస్ అధికారి తన సర్వీస్ రివాల్వర్‌ను అమ్మేయడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటన రాష్ట్ర పోలీసు విభాగంలో తీవ్ర కలకలం సృష్టించింది. సర్వీస్ రివాల్వర్‌ను ఎక్కడైనా తాకట్టు పెట్టి ఉంటాడన్న కోణంలోనూ విచారణ జరుగుతోంది. పోలీస్ స్టేషన్ లాకర్‌లో భద్రపరచాల్సిన దొంగల నుంచి రికవరీ చేసిన బంగారంతో పాటు, ఎస్సైకి కేటాయించిన సర్వీస్ తుపాకీ (రివాల్వర్) కూడా కనిపించకుండా పోవడం గమనార్హం. ఈ వస్తువులు అదృశ్యం కావడంతో, ఉన్నతాధికారులు కేసు నమోదు చేయించి, వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2020 బ్యాచ్‌కు చెందిన ఎస్సై భానుప్రకాష్ హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పీఎస్‌లో పనిచేశాడు. ప్రస్తుతం అంబర్‌పేట్ పీఎస్ క్రైం ఎస్సైగా ఉన్నాడు. ఆ సమయంలో ఓ కేసులో రికవర్ చేసిన నాలుగు తులాల



బంగారాన్ని తన డ్రాలో పెట్టాడు. కొన్ని రోజులకు అవి తీసి అమ్మేశాడు. బంగారాన్ని వాటి యజమానికి అప్పగిస్తానని చెప్పి నమ్మించి లోక్ అదాలత్‌లో కేసును క్లోజ్ చేయించాడు. కానీ వారికి ఎస్సై భాను ప్రకాష్ బంగారాన్ని తిరిగివ్వలేదు. ఉన్నతాధికారులకు విషయం తెలియడంతో అతడి మీద కేసును నమోదు చేసి సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.భాను ప్రకాష్ చెక్ చేసి చూడగా అందులో సర్వీస్ రివాల్వర్ లేదని గుర్తించారు. కేవలం 9ఎంఎం బుల్లెట్లు కొన్ని ఉన్నాయని, ఇటీవల రికవరీ చేసిన బంగారం కూడా లేదని స్టేషన్ పోలీసులు ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లగా వారి ఆదేశాలతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఎస్ఐ భాను ప్రకాష్ తన వ్యక్తిగత ఆర్థిక అవసరాల కోసం ఈ వస్తువులను విక్రయించి ఉంటాడని పోలీసుల ప్రాథమిక విచారణలో భావిస్తున్నారు. ఎస్ఐ భానుప్రకాష్ ఆర్థిక సమస్యలకు కారణంగా బెట్టింగ్ అని తెలుస్తోంది. అతడు గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులకు ప్రిపేర్ అవుతున్నానని చెప్పి తరచుగా సెలవులు తీసుకునేవాడని పోలీసులు తెలిపారు. బెట్టింగ్ లో అతడు అరకోటి రూపాయల పైగా నష్టపోయాడని, దాంతో ఆర్థిక సమస్యలు అతడ్ని వెంటాడాయి. ఈ క్రమంలో భానుప్రకాష్ ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసు శాఖ ఇచ్చిన సర్వీస్ రివాల్వర్‌ను ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు విక్రయించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసుల్లో రికవరీ చేసిన బంగారాన్ని సైతం వాటి యజమానికి ఇవ్వకుండా తానే విక్రయించి సొమ్ము చేసుకున్నాడని ప్రాథమిక విచారణలో తేలుతున్నాయి. ఇంతకీ సర్వీస్ రివాల్వర్ ఎవరికి విక్రయించాడు అనే కోణంలో విచారణ చేపట్టారు. పోలీసు శాఖ నిబంధనలు పాటించకపోగా, రూల్స్ ఉల్లంఘిస్తూ రివాల్వర్ అమ్మేయడంపై డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా ఉంది. త్వరలోనే అతడిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



# ఆటో ఫెయిర్ పెంపుపై న్యాయమైన నిర్ణయం తీసుకోవాలి

**ఆటో డ్రైవర్ల పై ఇంత కక్ష ఎందుకు..!**

**తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్**

**హైదరాబాద్, నవంబర్ 26 :** ఆటో ఫెయిర్ మీటర్ పెంపుపై తక్షణమే న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మొహమ్మద్ ఉమర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ 2014లో నిర్ణయించిన కనీస ఫెయిర్ ₹20 ఇప్పటికీ అమల్లో ఉండటాన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఆటో ఫెయిర్‌ను పెంచకపోవడం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ 11 సంవత్సరాల కాలంలో ఆర్టీసీ బస్ ఛార్జీలు 6 సార్లు పెరిగాయని, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెరగడంతో పాటు వారికి ప్రతి సంవత్సరం డీఏ ఇస్తున్నారని, అంతేకాక ఎమ్మెల్యేల జీతాలు ఒకేసారి 300% పెంచుకున్నారని గుర్తు చేశారు. జీవన వ్యయం, నిత్యావసరాలు, కూరగాయల ధరలు భారీగా పెరిగినప్పటికీ, తమకు 2014నాటి ఛార్జీలే అమలులో ఉండటం అసంఘటిత కార్మికవర్గమైన ఆటో డ్రైవర్ల జీవన హక్కును(ఆర్టికల్21) ఉల్లంఘించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు**

ఆటో ఫెయిర్ మీటర్ పెంపుపై తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ యూనియన్ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించింది. యూనియన్ విజ్ఞప్తికి స్పందించిన హెచ్ఆర్సీ ఆటో డ్రైవర్ల సమస్యలపై తక్షణ చర్యలు ప్రారంభించాలని ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ వేగవంతమైన స్పందనకు యూనియన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆటో డ్రైవర్లపై పడుతున్న భారాన్ని తగ్గించి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ఉల్లంఘించకుండా, ఫెయిర్ మీటర్ పెంపుపై తక్షణమే న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. త్వరలోనే యూనియన్ సమావేశమై తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తుందని యూనియన్ నాయకులు తెలియజేశారు.

# రాయితీలు ఇవ్వడమేంటి?

**భయాన్ని బలహీనపరుస్తున్నారు ● రాయితీలు ఇవ్వడం సరికాదు**

**ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం**





**హైదరాబాద్, నవంబర్ 25:** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది.ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోకపోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించబడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.

# నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

**ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ● రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్, నవంబర్ 25:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నేటి సాక్షి
కరీంనగర్ | గురువారం 27 నవంబర్ 2025



సంపాదకీయం

# రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు!

గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మ-రోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్దంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్దం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం పక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్దం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల పక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉ ంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు.తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

# కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం

- దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు
- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం. ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (REPM) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

- చైనా మాటలు ఎన్నటికీ లెక్కచేయం
- అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించింది
- చైనా రెచ్చగొట్టే ప్రకటన మానుకోవాలి
- చైనా ఇకనైనా తన తీరును మార్చుకోవాలి
- భవిష్యత్తులో దీనికి పరిణామాలు తప్పవు
- విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడి



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దాదాపు 5 ఏళ్ల తరువాత భారత్, చైనా మధ్య సంబంధాలు కుదట పడుతున్నాయని భావిస్తున్న తరుణంలో మరో వివాదం మొదలైంది. అరుణాచల్ ప్రదేశ్ గురించి చైనా చేసిన రెచ్చగొట్టే ప్రకటనపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చైనాకు సమాధానమిస్తూ.. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగమని, విడదీయరాని భాగమని అన్నారు. చైనా చేసే ఏ ప్రకటన కూడా ఈ వాస్తవాన్ని మార్చలేదని స్పష్టం చేశారు.అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన ఒక భారత పౌరుడిని ఏకపక్షంగా నిర్బంధించినందుకు సంబంధించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనలు చూశాం. ఆమెకు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ ఉంది. షాంఘై అంతర్జాతీయ విమానాశ్రయం నుండి జపాన్‌కు తన తదుపరి ప్రయాణం చేయాల్సి ఉంది. నిర్బంధం సమస్యను చైనాతో గట్టిగా లేవనెత్తాం. అంతర్జాతీయ విమాన ప్రయాణాన్ని నియంత్రించే అనేక నిబంధనలను ఉల్లంఘించిన వారి చర్యపై చైనా అధికారులు ఇంకా మాకు క్లారిటీ ఇవ్వలేదు" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.చైనా అధికారుల చర్యలు తమ దేశ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అన్ని దేశాల పౌరులకు 24 గంటల వరకు వీసా రహిత ప్రయాణానికి అనుమతిస్తుంది. బ్రిటన్‌లో నివసిస్తున్న భారత పౌరురాలు పేమా వాంగ్‌జోమ్ థోంగ్‌డోక్ నవంబర్ 21న లండన్ నుండి జపాన్‌కు వెళుతున్నారు. ఆమె మూడు గంటల పాటు నిర్ణయించిన స్టాప్ ఒక పీడకలగా మారింది. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమె పాస్‌పోర్ట్‌ను అరుణాచల్ ప్రదేశ్ ఆమె జన్మస్థలం అని రాసి ఉండటం వల్ల చట్టవిరుద్ధమని ప్రకటించారని పేర్కొన్నారు.థోంగ్‌డోక్‌తో జరిగిన సంఘటన గురించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడారు. ఆమెపై ఎలాంటి నిర్బంధ చర్యలు, నిర్బంధం లేదా వేధింపులు జరగలేదని పేర్కొన్నారు. చైనా సరిహద్దు తనిఖీ అధికారులు చట్టాలు, నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలను పూర్తి చేశారు. సంబంధిత వ్యక్తి యొక్క చట్టపరమైన హక్కులు, ప్రయోజనాలను పూర్తిగా రక్షించారని తెలుసుకున్నాం" అన్నారు. థోంగ్‌డోక్‌తో చేసిన ప్రవర్తనపై భారతదేశం (అధికారిక దౌత్య నిరసన)పై చైనా మరోసారి రెచ్చగొట్టే ప్రకటన చేసింది. మావో నింగ్ అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా వాదనలను కూడా ప్రస్తావించారు. చైనా వారు జాంగ్‌నాన్ లేదా దక్షిణ టిబెట్ అని ఆ ప్రాంతాన్ని పిలుస్తామని చెప్పారు. "జాంగ్‌నాన్ చైనాలో భాగం. భారతదేశం ద్వారా చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా ఎప్పుడూ గుర్తించలేదు" మరోసారి చైనా కయ్యానికి కాలు దువ్వుతోంది. అయితే చైనా తీరును భారత ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. చైనా ఇకనైనా తన తీరును మార్చుకోవాలని, భవిష్యత్తులో దీనికి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

# పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్ ఖాన్ హత్య!

**ఆఫ్ఘన్ మీడియా సంచలన ప్రకటన ● ఆరోపణలను ఖండించిన పాకిస్తాన్**



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో 'రహస్యంగా' చంపేశారని అఫ్ఘాన్ మీడియా ప్రకటించింది. అయితే, పాకిస్తాన్ ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ ఆరోపణలను ఖండించారు. ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారని చెబుతోంది. ఆఫ్ఘన్ మీడియా చేసిన ప్రచారంతో రావల్పిండిలోని అడియాలా జైలు వద్ద వేలాది మంది పీటీఐ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అఫ్ఘాన్ న్యూస్ వెబ్‌సైట్ 'అఫ్ఘానిస్తాన్ టైమ్స్' మంగళవారం రాత్రి సంచలన ప్రకటన చేసింది. "పాకిస్తాన్‌లోని విశ్వసనీయ మూలాలు తెలిపిన సమాచారం ప్రకారం, పీటీఐ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో రహస్యంగా చంపేశారు. అతని శవాన్ని జైలు నుంచి బయటకు తరలించారు" అని ఆ వార్తలో పేర్కొన్నారు. ఈ ఆరోపణలు 'కాబుల్ ఫ్రంట్‌లైన్' వంటి ఇతర అఫ్ఘాన్ మీడియా ఔట్‌లెట్లలో కూడా విస్తృతంగా ప్రచారం అయ్యాయి. 'పాకిస్తాన్ సైన్యంలోని రహస్య వ్యక్తులు' ఇచ్చిన సమాచారం అని చెప్పుకున్నారు. కానీ ఎలాంటి ఆధారాలు లేవు. పాకిస్తాన్ అధికారులు ఈ ఆరోపణలను 'తప్పుడు వార్త'గా ఖండించారు. "ఇమ్రాన్ ఖాన్ క్షేమంగా ఉన్నాడని.. అతనికి ఎలాంటి హాని జరగలేదు. ఈ రూమర్‌లు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడానికి ఉద్దేశించినవి" అని పాకిస్తాన్ సమాచార మంత్రిత్వ శాఖ అధికారులు ప్రకటించారు. అడియాలా జైలు సూపరింటెండెంట్ కూడా ఖాన్ ఆరోగ్యం బాగుందన్నారు. అతను తన ట్విట్టర్ ఖాతాను కూడా జైలు నుంచి నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు తప్పు అని ఇస్లామాబాద్ కోర్టులో సోమవారం స్పష్టం చేశారు. పాకిస్తాన్ మొబైల్ ఆపరేటర్లు కూడా ఈ రూమర్‌లు 'ఫేక్ న్యూస్'గా గుర్తించి, వాటిని అడ్డుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ రూమర్ వల్ల పీటీఐ కార్యక్రతలు మండిపడ్డారు. మంగళవారం అడియాలా జైలు వద్ద వేలాది మంది సమావేశమై, ఖాన్ ఆరోగ్యం గురించి సమాచారం కోరుతూ నిరసనలు చేశారు. ఖాన్ సోదరి అలీమా ఖాన్, డాక్టర్ ఉజ్మా, నూరీన్ నియాజీలు జైలు గేటు వద్ద కూర్చుని ధర్నా చేశారు. అయితే, పోలీసులు వారిని బయటకు తీసుకెళ్లారు. 3 రోజులుగా మిమ్మల్ని ఇమ్రాన్ ఖాన్‌తో కలవనీయకుండా ఆపేశారు. అతనికి ఏమైందో తెలుసుకోవాలి అని అలీమా ఖాన్ మీడియా ముందు డిమాండ్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్నారు. అవినీతి, రాష్ట్ర ద్రోహం వంటి 20కి పైగా కేసుల్లో అతనిక శిక్ష విధించారు. గత నెలలో అతను సైనిక అధిపతి అసీమ్ మునీర్‌పై తీవ్రంగా విమర్శించాడు. డెమోక్రసీని చీల్చి, 'అసీమ్ లా'ను రుద్దుతున్నారు" అని ఖాన్ పేరిట జైలు నుంచి ప్రకటన విడుదల చేశారు. అయితే ఈ రూమర్‌ను నమ్మేవాళ్లు ఎక్కువగా ఉన్నారు. ఇమ్రాన్ ఖాన్‌ను బయటకు చూపించాలని డిమాండ్ చేసేవారు పెరుగుతున్నారు.

# ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడి అరెస్ట్

**షోయెబ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు**






**న్యూఢిల్లీ, నవంబర్ 26:** నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసులో ఎన్ఐఏ మరో నిందితుడిని అరెస్టు చేసింది. దర్యాప్తు సంస్థ తెలిపిన ప్రకారం, ఈ నిందితుడు కారు పేలుడుకు ముందు ప్రధాన నిందితుడు, ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీకి సహకరించాడు. అతనికి ఆశ్రయం కల్పించడంతో పాటు అవసరమైన సహాయం అందించాడని అభియోగాలు ఉన్నాయి. ఢిల్లీలో కారు పేలుడు ఘటనలో తాజాగా అరెస్టు అయిన నిందితుడి పేరు షోయెబ్. అతడు హర్యానాలోని ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామానికి చెందినవాడు. రెండు వారాల కింద ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనకు ముందు వరకు నిదింతుడు షోయెబ్ ఉగ్రవాది ఉమర్‌కు తన ఇంట్లో ఆశ్రయం ఇచ్చాడు. దాంతో పాటు ఉమర్‌కు కావాల్సిన అన్ని సమకూర్చినట్లు ఎన్ఐఏ ప్రాథమిక దర్యాప్తు తేలింది. ఈ అభియోగాలతోనే నిందితుడు షోయె-బ్‌ను బుధవారం నాడు ఎన్ఐఏ అరెస్ట్ చేసింది.ఉగ్రవాది ఉమర్ నబీకి ఆశ్రయం ఇవ్వడమే కాకుండా, అతనికి షోయెబ్ అన్ని రకాల లాజిస్టిక్ సపోర్ట్ కూడా అందించాడని తెలిపింది. ఇందులో వసతి, సామాగ్రి, ఇతర రకాల సహాయం ఉన్నాయి. ఈ కేసులో షోయెబ్ ఏడవ నిందితుడిగా ఉన్నాడు. ఇంతకుముందు ఉమర్ కు సంబంధించిన మరో ఆరుగురు సహచరులను అరెస్టు చేసింది.ఈ చర్య కేసు నంబర్ కింద జరిగింది. ఢిల్లీలో ఉమర్ ఆత్మాహుతి దాడికి సంబంధించిన ఆధారాలపై దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ పనిచేస్తోంది. అనేక రాష్ట్రాల్లోని స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహిస్తోంది. ఈ దాడిలో పాల్గొన్న ఇతర వ్యక్తులను గుర్తించి, అరెస్ట్ చేస్తున్నారు. ఈ ఉగ్రదాడి వెనుక ఉన్న పూర్తి కుట్రను ఛేదించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. త్వరలోనే మిగతా నిందితులను, దాడికి ప్లాన్ చేసిన మాస్టర్ మైండ్.. దాడికి కారణాలు దర్యాప్తులో తేలతాయన్నారు.


# డాక్టర్ 'యమదూతా'స్! కేరాఫ్ 'ప్రైవేట్ హాస్పిటల్స్

## పేషెంట్ల ప్రాణాలు పోతేనేం.. ఉంటేనేం!

**ఓపీ, ల్యాబ్, మెడికల్, ప్యాకేజ్ బిల్లు కట్టిండ్రా లేదా? అన్నదే వారికి ముఖ్యం!**

**హాస్పిటల్‌లో ఏదైనా జరిగితే 'ఐఎంఏ' అండ.. 'పోలీసుల' సెక్యూరిటీ.. 'ప్రెస్' వాళ్ల సహకారం ఉంటే చాలు!**

**హాస్పిటళ్లకు అందుబాటులో 'శవాలపై ప్యాలాలు' ఏరుకునే బ్యాచ్.. ఎనీ టైం రెడీ!**




'వైద్యోనారాయణో హరి'! అని కీర్తిస్తుంటారు. అంటే వైద్యుడు.. దేవుడితో సమానమని అర్థం.! కానీ, ఇటీవల 'కొందరు' వైద్యులు వచ్చిరాని వైద్యం చేస్తూ.. నిర్లక్ష్యంగా ట్రీట్మెంట్ ఇస్తూ.. డైరెక్ట్ 'యమదూత'లతోనే డీల్ కుదుర్చుకున్నట్టు పేషెంట్ల ప్రాణాలు తీస్తూ వీళ్లందరి అండతో 'సేఫ్' సైడైపోతున్నరు. కరెన్సీ కట్టలకు కక్కుర్తికి అలవాటు పడిన పలు ప్రైవేటు డాక్టర్ల తీరు ట్రీట్మెంట్ కోసం వచ్చిన పేషెంట్ల ప్రాణాలను తీస్తోంది. పేషెంట్లకు సరైన ట్రీట్మెంట్ అందించి ప్రాణాలు నిలబెట్టాల్సిన వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఎండీ ఫిజిషియన్, ఎంఎస్ సర్జన్ లతో పాటు పలు ఉన్నత విద్యార్హతలున్న డాక్టర్ల పేర్లు సైన్ బోర్డులపై ప్రదర్శించి అర్హత లేనివారితో మమ అనిపిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. 'ఐఎంఏ' అండతో..ఆయువు తీరిన పేదల ప్రాణాలకు ఎంతో కొంత లెక్కకట్టి పెద్ద గొడవ జరగకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారుల తనిఖీలు సైతం నామమాత్రంగా ఉండడం, ఇలాంటి వారికి కలిసొస్తుండడంతో దినదినాభివృద్ధి చెందుతున్నారు. ఫలితంగా డాక్టర్ల నిర్లక్ష్యపు ట్రీట్మెంట్ వల్ల పిల్లలు, పెద్దలు, బాలింతలు వరుసగా ప్రాణాలు పోగొట్టుకున్నారు.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)




### కోరుట్ల 'మమత పిల్లల హాస్పిటల్'లో..

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన విజయ్, నందిని దంపతుల ఐదేళ్ల కొడుకు వేదాన్ష్ ఈ నెల 18న అనారోగ్యానికి గురికావడంతో కోరుట్ల పట్టణంలోని మమత పిల్లల హాస్పిటల్‌కు ట్రీట్మెంట్ కోసం తీసుకెళ్లారు. టెస్టులు చేసిన డాక్టర్లు వైరల్ ఫీవర్ ఉందని అడ్మిట్ చేసుకున్నారు. ట్రీట్మెంట్ పొందుతూ బాలుడు చనిపోయాడు. బాలుడి మృతికి డాక్టర్ నిర్లక్ష్యమే కారణమని.. సరైన ట్రీట్మెంట్ ఇవ్వకపోవడం వల్లే వేదాన్ష్ మృతిచెందాడని, బాలుడి కుటుంబీకులు వైద్యుడిపై కేసు నమోదు చేయాలని హాస్పిటల్ ముందు ఆందోళన చేపట్టారు. హాస్పిటల్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో హాస్పిటల్ యాజమాన్యం 'పోలీసుల' రక్షణ కోరడంతో బందోబస్తు ఏర్పాటు చేసుకున్నారు. వెంటనే 'ఐఎంఏ' కూడా రంగంలోకి దిగి 'రెడీమేడ్-మధ్యవర్తులకు' ఎంట్రీ ఇచ్చి బాధితులు, హాస్పిటల్ యాజమాన్యంతో చర్చలు జరిపి ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిర్చినట్లు ప్రచారంలో ఉంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 'బాలుడి కుటుంబానికి' ఆర్థిక చేయూతనిచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఎవరికెంత ఇచ్చారో? ఎవరెంత పంచుకుని 'జేబులు' నింపుకున్నరో 'శవాలపై ప్యాలాలు' ఏరుకునే బ్యాచ్‌కు మాత్రం పక్కాగా తెలిసే ఉంటదని బయట టాక్! బహుశా అందుకేనేమో పోలీసు స్టేషన్‌లో ఎలాంటి కేసు నమోదు కాలేదు.. ఏ పేపర్లలోనూ ఒక్క 'వార్త' కూడా రాలేదు. దటీజ్ 'ఐఎంఏ' పవర్ 'పాలిటిక్స్'.. అని పట్టణంలో చర్చానీయాంశమైంది.



ఇంకేం బాధిత పేషెంట్ల 'ఖేల్ ఖతం-దుకాణ్ బంద్'!

సో.. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ వైద్యులు

వారం రోజుల వ్యవధిలోనే 'వైద్యం వికటించి' బాలుడు, యువకుడి మృతి

డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమంటూ బాధితుల ఆందోళన

కోరుట్లలో గప్ చుప్.. మెట్ పల్లి పీఎస్ లో కేసు నమోదు

'మధ్యవర్తుల'తో హాస్పిటల్ యాజమాన్యాల సెటిల్మెంట్లు

### మెట్‌పల్లి 'శ్రీ ఆరోగ్య హాస్పిటల్'లో..

మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన పోతుగంటి శేఖర్ (46) శనివారం ఉదయం దమ్ము వస్తోందని ఆర్ఎంపీ సూచనతో మెట్ పల్లి పట్టణంలోని 'శ్రీ ఆరోగ్య హాస్పిటల్'కు వెళ్లాడు. టెస్టులు చేసిన డాక్టర్.. బ్లడ్‌లో ఇన్ఫెక్షన్ ఉందని, ప్లేట్‌లెట్స్ఎక్కువ అయ్యాయని మెడిసిన్ ఇచ్చారు. ఏమైందో, ఏమో సాయంత్రం పల్స్ రేటు తగ్గిందని, సీరియస్‌గా ఉందని, వెంటనే నిజామాబాద్ హాస్పిటల్ తీసుకెళ్లాలని సూచించారు. కుటుంబ సభ్యులు శేఖర్ ను నిజామాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. రోజంతా అడ్మిట్ చేసుకొని డిసీజ్ కు అనుగుణంగా ట్రీట్మెంట్ ఇవ్వకుండా, వచ్చిరాని ట్రీట్మెంట్ ఇవ్వడంతోనే శేఖర్ చనిపోయాడు. దీంతో ఆగ్రహించిన బంధువులు అర్ధరాత్రి 12 నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు హాస్పిటల్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సంఘటనపై సైతం 'శవాలమీద ప్యాలాలు' ఏరుకునే బ్యాచ్ (మధ్యవర్తులు) ఎంటర్ అయ్యి పంచాయతీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, ఈ విషయమై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇక్కడ 'ట్విస్ట్' ఏంటంటే 'ప్రాణాలు' పోగొట్టుకున్న కుటుంబీకులకు.. శవాలపై 'ప్యాలాలు' ఏరుకునే బ్యాచ్'కు ముల్లెలు ముట్టినంక కేసు నమోదు అయినట్టు పోలీసులు ప్రకటించడం విశేషం.! ఇదే విధంగా కోరుట్ల కొత్త బస్టాండ్ ఔట్ గేట్ ముందున్న హాస్పిటల్ లో ఓ బాలింతరాలి మృతికి కారణమైన వైద్యులపై కానీ, హాస్పిటల్ పై కూడా ఎలాంటి కేసులు కాలేవు. పైగా 'ఐఎంఏ' అండతో 'శవాలపై ప్యాలాలు' ఏరుకునే బ్యాచ్ సహకారంతో బేరసారాలు జరిగినట్టు అప్పట్లో కోరుట్లలోనూ చర్చనీయాంశమైంది.! దీని ద్వారా అర్థమైందేంటంటే డాక్టర్లు 'వచ్చిరాని వైద్యం' చేయొచ్చు.! అదే 'వైద్యం వికటించి' ప్రాణాలు తీయొచ్చు.! ఇవేవీ జరక్కపోతే 'అడ్డగోలు' బిల్లులు వసూలు చేయొచ్చు.. ఏదైనా జరిగితే 'సెటిల్మెంట్-బ్యాచ్'లతో పోయిన 'ప్రాణాలకు-ఖరీదు 'కట్టి-బేరాలు' కుదుర్చుకోవచ్చని సమాజానికి మంచి మెసేజ్ ఇస్తున్నారు.! వీటితో పాటు జగిత్యాల పట్టణంలో ఈ ఏడాది పలు ప్రైవేటు హాస్పిటల్స్ లో ఇలాంటి పేషెంట్ల మరణాలు పదుల సంఖ్యలో జరిగినట్లు బాధిత కుటుంబ సభ్యులు హాస్పిటల్ల ధ్వంసం, ఆందోళనలు చేసిన సంఘటలు ఉన్నాయి.




### ఆర్ఎంపీ వైద్యులే.. హాస్పిటల్లకు ఆయువు

కోరుట్ల, మెట్ పల్లి పట్టణాల్లో సుమారు 51 ప్రైవేటు హాస్పిటల్స్ ఉన్నాయని అంచనా. వీటిలో కొన్ని హాస్పిటల్ ఆర్ఎంపీలు 'సిండికేట్'గా ఏర్పడి ఇతర ప్రాంతాల నుంచి డాక్టర్లను తీసుకొచ్చి 'మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్' పెట్టి నడిపిస్తున్నారు. ఇటీవల చాలామంది పేషెంట్లు 'వైద్యం వికటించి'న మరణాలు చాలా వరకు మేనేజ్మెంట్ హాస్పిటల్స్ లోనే జరుగుతున్నట్లు తెలుస్తోంది.

### 'అర్హత' కలిగిన స్పెషలిస్టులు ఏరి.?

హాస్పిటల్స్ బోర్డుల మీద స్పెషలిస్టుల పేర్లు ఉంటాయే తప్ప.. సేవల్లో వీరు కనిపించరు. ఆఫీసర్లు తనిఖీలకు వెళ్లిన టైంలో ఈ రోజు సదరు 'స్పెషలిస్టు' డాక్టర్ రాలేదని మేనేజ్మెంట్, సిబ్బంది సర్దిచెప్పడం, అధికారులు తలూపడం షరా 'మామూలు'గా జరిగిపోతుంది. సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతోనే ఇలాంటి ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు 'ట్రీట్మెంట్' కోసం వచ్చిన 'పేద-మధ్య తరగతి' ప్రజలను ట్రీట్మెంట్ పేరిట దోపిడీ చేసి రూ. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వీటి యాజమాన్యాలకు వైద్యారోగ్యశాఖకు చెందిన కొందరు అధికారులు అండగా ఉన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది.

### 'ఐఎంఏ' అండగా 'మధ్యవర్తుల' ద్వారా సెటిల్మెంట్లు.?

ట్రీట్మెంట్ కోసం ప్రైవేటు హాస్పిటల్లో అడ్మిట్ అయ్యి వైద్యుల నిర్లక్ష్యం, వైద్యం వికటించి చనిపోయిన పేషెంట్ల బంధువులతో కొందరు 'మధ్యవర్తులు'.. 'ఐఎంఏ' అండగా సెటిల్మెంట్లు చేస్తూ పబ్బం గడుపుతున్నట్లు సమాచారం. ఏదైనా హాస్పిటల్లో పేషెంట్ చనిపోతే 'మధ్యవర్తుల-టీమ్' అక్కడికి చేరుకొని అంతా తాము చూసుకుంటామని 'నష్టపరిహారం' ఇప్పిస్తామని చెబుతున్నట్లు తెలిసింది. ఇటు బాధితులు, అటు డాక్టర్లు, యాజమాన్యాలతో చర్చలు జరిపి భారీ ఎత్తున డీల్ కుదిర్చి బాధితులకు ఎంతో 'కొంత' అప్పజెప్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఇలాంటి సంఘటనలు కోరుట్ల.. మెట్‌పల్లి.. జగిత్యాల పట్టణాల్లో చాలా జరిగినట్లు తెలుస్తోంది.

### తనిఖీలు చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు

రెగ్యులర్‌గా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటళ్లను తనిఖీలు చేస్తున్నాం. ప్రైవేటు హాస్పిటల్స్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం. బాధితులు ఫిర్యాదు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

- ప్రమోద్ కుమార్, జిల్లా వైద్యాధికారి, జగిత్యాల











## హక్కుల సాధనకై ఉద్యమించాలి




**నేటి సాక్షి, గంభీరావుపేట:** జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే – ఐజేయూ) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ అన్నారు. బుధవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) గంభీరావుపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యంగా ఉండి విభేదాలు లేకుండా పనిచేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తోడ్పడుతున్న తమ సంఘం ఏకైక సంఘమే అని అన్నారు. దశాబ్దాల కాలం నుంచి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తమ సంఘం అనేక పోరాటాలు చేసిన ఘనత ఉందని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయూడబ్ల్యూజే ఐజేయు రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు.

## రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**



**నేటి సాక్షి, సిరిసిల్ల:** భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి పునాది అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పేర్కొన్నారు. బుధవారం సిరిసిల్ల జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు గోపి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న దేశమంతటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. దీనినే 'సమ్విధాన్ దివాస్' లేదా 'జాతీయ చట్ట దినోత్సవం' అని కూడా పిలుస్తారని ఆయన వివరించారు. "76 ఏళ్లు పూర్తి చేసుకున్న భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి, జాతీయ ఐక్యతకు పటిష్ఠమైన పునాదిగా నిలిచింది" అని ఆయన కొనియాడారు. దేశ ప్రజాస్వామ్యానికి దృఢమైన పునాది వేసిన మన రాజ్యాంగం మన హక్కులు, బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలకు దిశానిర్దేశం చేసిన అత్యంత ప్రామాణిక గ్రంథమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలో ప్రతిఫలించిన విలువలను కాపాడుతూ, దేశ అభ్యున్నతికి కట్టుబడి ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని గోపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ఆఫీస్ ఇన్‌చార్జ్ భాగయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మోర శ్రీహరి, పట్టణ కార్యదర్శి సూరం వినయ్, బీజేపీ సీనియర్ నాయకులు ఉరగొండ రాజు, శేఖర్, చొక్కి శ్రీనివాస్, జిందం సంతోష్, మల్లికార్జున్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవి**



**నేటి సాక్షి, ఆదిలాబాద్:** పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని 166 గ్రామపంచాయతీలకు సంబంధించిన మొదటి విడత నామినేషన్లు రేపటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మొత్తం 1408 పోలింగ్ కేంద్రాలు గుర్తించామని చెప్పారు. ఎన్నికలు పూర్తిగా నిస్పక్షపాతంగా జరిగేందుకు అన్నిరకాల భద్రత చర్యలు చేపట్టామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కఠినంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల కోసం అవసరమైన పోలింగ్ సామాగ్రి ఇప్పటికే సంబంధిత మండల కేంద్రాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఆర్డీఓ స్రవంతి, డీఎల్‌పీఓ ఫణిందర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లోటుపాట్లు లేకుండా ఎన్నికలు

**హైదరాబాద్, నవంబర్ 26:** గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు, భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. అదనపు డీజీ మహేష్ భగవత్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నేటి సాక్షి, వేములవాడ:** రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్ లో కాంగ్రెస్‌వేములవాడ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని లక్ష్యంగా చేసుకుని నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపిక 'సెలెక్ట్ అండ్ ఎలెక్ట్' పద్ధతిలో ఉంటుందని, ఏకగ్రీవ అభిప్రాయం వచ్చిన చోట నామినేషన్ వేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన



గౌరవం దక్కుతుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వాతావరణం ఉందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారని



తెలిపారు. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమే దీనికి నిదర్శనమన్నారు. దేశంలో బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, రైతు రుణ మాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని కార్యకర్తలను ఆదేశించారు. ప్రజల మద్దతు పొంది, కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. "గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. మీకు అండగా నేను ఎల్లప్పుడూ ఉంటాను," అని ఆయన భరోసా ఇచ్చారు. గత ఎన్నికల్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పోటీ చేసిన వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, తాము ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటామని ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## హైదరాబాద్‌లో బోర్డు తిప్పేసిన ఐటీ సంస్థ

**హైదరాబాద్,నవంబర్25 :** హైదరాబాద్‌లో మరో ఐటీ సంస్థ బోర్డు తిప్పేసింది. ఉద్యోగాల పేరిట ఒక్కో విద్యార్థి, నిరుద్యోగి నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసి కంపెనీ డైరెక్టర్ పరారైనట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లోని ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ కంపెనీ సుమారు 400మంది నుంచి డబ్బులు వసూలు చేసింది. 3 లక్షలు చెల్లిస్తే శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తామని ఈ సంస్థ నమ్మబలికింది. దీంతో వందలాది మంది డబ్బులు చెల్లించారు. వసూలు చేసిన డబ్బులతో కంపెనీ డైరెక్టర్ స్వామినాయుడు పరారయ్యాడు. బాధితులు ఫిర్యాదు చేశారు.

## అభివృద్ధి చెందాలంటే కొత్తగా ఆలోచించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నేటి సాక్షి, మంచిర్యాల:** ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలంటే నూతనంగా ఆలోచించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్‌ఫోర్డ్ పాఠశాలలో నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైన్స్ రోజురోజుకి అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో నూతన ఆలోచనల ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. నూతన ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందని తెలి పారు. విద్యార్థులను సాంకేతికత వైపుగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచమతా ఆధునిక సాంకేతి కతవైపు నడుస్తుందని, విద్యార్థులు సైన్స్‌లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని, నిరుత్సా హపడకుండా ఏకాగ్రతతో



అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దోమతెరల పంపిణీ



**నేటి సాక్షి, తాండూర్:** లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ తెలంగాణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం దోమ తెరలను పంపిణీ చేశారు. గవర్నర్ సింహరాజు కోదండరామ్ సందర్శించి పలు సూచనలు చేశారు. ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ ఎల్సీఎఫ్ లీడర్ దీపక్ బట్టాచార్య సహకారంతో 100 దోమతెరలను పేదవారికి అందించడానికి గాను క్లబ్ కు అందజేయగా లయన్స్ క్లబ్ నిర్వాహకులు నిరుపేదలకు అందజేశారు. అంతకుముందు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రెక్కల నారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా 50 మందికి డయాబెటిక్ (మధుమేహం), బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 320జీ గవర్నర్ సింహారాజు కోదండరామ్, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రెక్కల నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ డిస్టిక్ ట్రెజరర్ గాలేపెల్లి వెంకటి, మైక్రో క్యాబినెట్ మెంబర్ డీజీ అఫీషియల్ విజిట్ మెంబర్ లక్ష్మయ్య, జీఎల్టీ కోఆర్డినేటర్ రమేష్, లియో కోఆర్డినేటర్ డి నారాయణరావు, రీజినల్ చైర్మన్ దేవులపల్లి రాజయ్య, జోన్ చైర్మన్ బొమ్మ బాపురెడ్డి, క్యాబినెట్ మెంబర్ రౌతు వెంకటేశం, తాండూర్ తెలంగాణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేవరకొండ రాజయ్య, సెక్రటరీ బాల ప్రసాద్ మారు, ట్రెజరర్ కేశెట్టి సంతోష్ కుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ సిరంగి శంకర్, ఉపాధ్యక్షులు ఠాకూర్ ఉమ్లవ్ సింగ్, మద్దికుంట రామచందర్, తాటిపాముల సాంబమూర్తి, ఎలుక రామచందర్ తోగరు శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ ఐఏఎస్ అవతారం

**ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్టు**

**హైదరాబాద్,నవంబర్ 26:** ఐఏఎస్‌గా అవతారమెత్తి ప్రజలను మోసగిస్తున్న వ్యకిని ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఏసీగార్డ్స్‌లోని కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమ మండలం డీసీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. చంపాపేటకు చెందిన బత్తిని శశికాంత్ ఏనిమేషన్ కోర్సు చేసి చిన్న కంపెనీ ఏర్పాటు చేశాడు. ఇతని స్వస్థలం ఏపీలోని ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు. ఇటీవల షేక్‌పేటలోని అపర్ణ ఔరా అపార్టుమెంట్‌కు మకాం మార్చాడు. నేర్చుకున్న ఏనిమేషన్ కోర్సును ఉపయోగించి తన పేరిట నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు తయారు చేశాడు. పోలీసు, ఎన్ఐఏలో ప్రత్యేక ఆపరేషన్ల కోసం తనను ప్రభుత్వం నియమించిందని నమ్మబలుకుతూ తిరుగుతుండేవాడు. తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను గన్‌మెన్లుగా నియమించుకున్నాడు. గన్‌మెన్లతో కలిసి షేక్‌పేటలోని గోల్డ్ జిమ్‌కు వెళ్లేవాడు. కసరత్తు చేస్తున్న సమయంలో ఫోన్ రింగ్‌కాగా ప్రత్యేక ఆపరేషన్‌కు వెళుతున్నానంటూ హడావిడిగా జిమ్ నుంచి బయటికి వెళ్లేవాడు. ఈనేపథ్యంలో టీఎస్ఐఐసీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నానని, ఖాళీ స్థలాలు కేటాయించే విభాగానికి ప్రత్యేక ఐఏఎస్ అధికారినంటూ జిమ్ ఎండీ అలీ హసన్‌కు చెప్పాడు. పరిశ్రమ స్థాపన కోసం స్థలం కేటాయింపు జరిగిదంటూ నకిలీ అలాట్‌మెంట్ ఆర్డర్ తయారు చేసి అలీ హసన్‌కు చూపించి, రూ.10.50 లక్షల నగదు బ్యాంకు నుంచి బదిలీ చేయించుకున్నాడు. జిమ్‌కు వచ్చే మరో వ్యక్తి నుంచి రూ.10లక్షలు వసూలు చేశాడు. కేటాయింపు జరిగిందని చూపించిన స్థలం తన పేరుపై బదిలీ కాకపోవడంతో అలీ హసన్‌కు ఇతని ప్రవర్తనపై అనుమానం వచ్చి ఫిల్మ్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శశికాంత్‌ను అరెస్టు చేసి రెండు చరవాణులు, ఆరు సిమ్‌కార్డులు, రెండు వాకీటాకీలు, నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి గన్‌మెన్లుగా వ్యవహరించిన తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను అరెస్టు చేయాల్సి ఉందని డీసీపీ శ్రీనివాస్ చెప్పారు.



## కార్మిక చట్టాలను రద్దు చేయాలి

**నేటి సాక్షి, తాండూర్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఐఎన్‌టీయూసీ బెల్లంపలిల ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడంతో వాటిని రద్దు చేయాలని సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం కార్మికులతో కలిసి జీఎం విజయ్ భాస్కర్ రెడ్డికు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా సెక్రటరీ మాధవ కృష్ణ, ఖైరగుడా పిట్ సెక్రటరీ భాస్కరాచారి, జీఎం కార్యాలయ పిట్ సెక్రటరీ కొంక భీమేష్, ఏరియా కమిటీ మెంబర్ ఆడే శ్రీనివాస్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# చిత్తుగా ఓడిన టీమిండియా

**సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన దక్షిణాఫ్రికా**

**రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఘన విజయం**

**140 పరుగులకే కుప్పకూలిన భారత్**

**408 పరుగుల భారీ తేడాతో గెలుపు**




భారత క్రికెట్ జట్టుకు టెస్టుల్లో మరో ఘోర ఓటమి ఎదురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో 0-3తో వైట్ వాష్ అయిన భారత జట్టు.. సరిగ్గా ఏడాది తర్వాత మరోసారి వైట్ వాష్ అయ్యింది. అయితే ఈసారి సౌతాఫ్రికా చేతిలో.. రెండో టెస్టులో ఘోరంగా ఓడింది. ఏకంగా 408 పరుగు తేడాతో చిత్తు చిత్తుగా ఓడింది. ఈ క్రమంలో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-0తో దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. కాగా భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇన్ని పరుగుల తేడాతో ఓడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మ్యాచ్‌ను డ్రా చేసుకోవాలంటే చివరి రోజంతా క్రీజులో నిలవాల్సిన పరిస్థితిలో.. ఓవర్ నైట్ స్కోరు 27/2 తో ఐదో రోజు రెండో ఇన్నింగ్స్‌ను భారత్ కొనసాగించింది. అయితే మరో 113 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లను కోల్పోయింది. టీమిండియా బ్యాటర్లలో రవీంద్ర జడేజా (54 87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేశాడు. యశస్వి జైస్వాల్ (13), సాయి సుదర్శన్ (14), వాషింగ్టన్ (16) లు మినహా మిగిలిన అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ ఆరు వికెట్లు తీశాడు. కేశవ్ మహరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సేనురన్ ముత్తుసామిలు చెరో వికెట్ పడగొట్టారు. యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6), సాయి సుదర్శన్(14), కుల్దీప్ యాదవ్(5), ధ్రువ్ జురెల్(2), రిషభ్ పంత్(13), వాషింగ్టన్ సుందర్(16), మహమ్మద్ సిరాజ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హర్మర్(6/37) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు. రెండో ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత్.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌ను కూడా చేయలేకపోయింది. రోడ్డులాంటి పిచ్‌పై భారత బ్యాటర్లు విఫలమవ్వడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే కైవసం చేసుకుంటుంది.

**మ్యాచ్ సంక్షిప్త స్కోరు..**

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్-489 ఆలౌట్
భారత తొలి ఇన్నింగ్స్-201 ఆలౌట్
దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్-260 5 డిక్లేర్
భారత్ రెండో ఇన్నింగ్స్-140 ఆలౌట్

# ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది

**జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి.. మ్యాచ్ అనంతరం రిషభ్ పంత్**




జట్టుగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోకపోవడంతోనే ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నామని టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. ప్రత్యర్థి తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ విజయంతో సౌతాఫ్రికా 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. 93 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. గతేడాది ఇదే సమయంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను 3-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ గెలిచింది. మ్యాచ్ అనంతరం మాట్లాడిన రిషభ్ పంత్.. ఈ ఘోర పరాజయం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. సౌతాఫ్రికా తమ కంటే మెరుగ్గా ఆడిందని కొనియాడాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి. మా కంటే బాగా ఆడిన సౌతాఫ్రికాకు ఈ గెలుపు దక్కాల్సిందే. సిరీస్ మొత్తం వారు ఆధిపత్యం చెలాయించారు. అయితే క్రికెట్‌ను ఏ మాత్రం తేలికగా తీసుకోవద్దనే విషయం మరోసారి స్పష్టమైంది. సొంతగడ్డపై ఆడుతున్నామనే అడ్వాంటేజ్ ఉన్నా.. కొన్నిసార్లు మ్యాచ్‌లో ముందంజలో నిలిచినా.. వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాం. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరింత మెరుగవ్వాలి. సొంతగడ్డపై ఆడినా.. విదేశాల్లో ఆడినా.. క్రికెట్ ఎప్పుడూ ఆటగాళ్ల నుంచి పట్టుదల, ప్రయత్నాన్ని డిమాండ్ చేస్తుంది. బ్యాటింగ్ విభాగం సమష్టిగా విఫలమైంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఈ సిరీస్‌లో మాకు ఉన్న ఏకైక సానుకూల అంశం ఏంటంటే.. మా సొంత ప్రణాళికపై ఫోకస్ పెట్టడం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.

## పాకిస్థాన్ కంటే దిగజారిన భారత్

సౌతాఫ్రికాతో ఘోర పరాజయం అనంతరం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో భారత్ స్థానం దిగజారింది. దాయాదీ పాకిస్థాన్ కంటే భారత్ స్థానం కిందకు పడిపోయింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని భారత జట్టు 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై ఇది మూడో క్లీన్ స్వీప్ కాగా.. వరుసగా రెండోది. ఈ రెండు పరాజయాలు కూడా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలోనే ఎదురు కావడం భారత టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై ఆందోళన రేకెత్తిస్తోంది. తాజా పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ఏకంగా ఐదో స్థానానికి పడిపోయింది. శత్రు దేశం పాకిస్థాన్ భారత్ కంటే ముందు నిలవడం చూసి అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంగ్లండ్ పర్యటనతో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభించిన భారత్ ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగు గెలిచి మరో నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా కొనసాగుతుండగా.. సౌతాఫ్రికా రెండో స్థానంలో నిలిచింది. శ్రీలంక, పాకిస్థాన్ భారత్ కంటే ముందున్నాయి. గత రెండేళ్లలో సొంతగడ్డపై భారత టెస్ట్ టీమ్‌కు ఇది రెండో వైట్‌వాష్. గతేడాది ఇదే సమయంలో భారత్ 0-3తో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ అయ్యింది. ఈ పరాజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. అప్పుడు కూడా స్పిన్ పిచ్‌లపై భారత బ్యాటర్లు విఫలమై మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓడిపోగా.. సీనియర్ ఆటగాళ్లు అయిన రవిచంద్రన్ అశ్విన్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. టెస్ట్ టీమ్ పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్.. ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చి ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేశాడు. కానీ తాజా సిరీస్‌కు అతను గాయంతో దూరం కాగా.. టీమిండియా మునపటి ఫలితాన్నే రిపీట్ చేసింది. ఈ సిరీస్ తర్వాత టీమిండియాకు టెస్ట్‌ల్లో సుదీర్ఘ విరామం దొరకనుంది. వచ్చే ఏడాది అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనున్న భారత్.. మళ్లీ 2027లోనూ టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది. ఈ సుదీర్ఘ విరామాన్ని టీమిండియా టెస్ట్ టీమ్ బలోపేతానికి ఉపయోగించుకోవాలనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సొంతగడ్డపై పిచ్‌ల తయారి విధానంపై పునరాలోచన చేయాల్సి ఉంది. 2027లో సొంతగడ్డపై టీమిండియా ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ లోపు టీమిండియా స్పెషలిస్ట్ టెస్ట్ బ్యాటర్లను తయారు చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

# స్వదేశంలో రెండుసార్లు క్లీన్ స్వీప్!

**హెడ్ కోచ్‌గా గౌతమ్ పరిస్థితి ఏంటి?**



టీమిండియా మరో టెస్టు సిరీస్‌లో ఓడిపోయింది. దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘోరంగా పరాజయం పాలైంది. ఇది ఒక్కటే కాదు భారత్ హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన పరిణామాలు చూస్తుంటే ఆయన కోచింగ్‌పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆటగాళ్లను పంపించిన విధానంపై, జట్టు కూర్పుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో భారత క్రికెట్ జట్టు మరో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. దక్షిణాఫ్రికా, భారతదేశంలో ఆడిన 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుంది. ఈ ఓటమితో గంభీర్ కోచింగ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తాయి, అతను ఒక టెస్ట్‌లో వాషింగ్టన్ సుందర్‌ను మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి పంపాడు. తదుపరి మ్యాచ్‌లో బ్యాటింగ్ ఆర్డర్ మార్చారు. ధ్రువ్ జురెల్, రిషబ్ పంత్ ఇద్దరు వికెట్ కీపర్లను ప్లేయింగ్ 11లో ఉంచే వ్యూహం కూడా ఫ్లాప్ అయ్యింది. జట్టులో టెస్ట్ స్పెషలిస్టుల స్థానంలో ఆల్ రౌండర్లకు ప్రాధాన్యతనిస్తున్నారు, అయితే వారిని కూడా సరిగా ఉపయోగించడం లేదు. నితీష్ కుమార్ రెడ్డి రెండో టెస్ట్ ఆడాడు, కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 10 ఓవర్లు మాత్రమే వేశాడు. ఇక్కడ గౌతమ్ గంభీర్ రిపోర్ట్ కార్డ్‌ను పరిశీలిద్దాం. అతని కోచింగ్‌లో భారత్ ఎన్ని టెస్ట్‌లు ఆడిందో, వాటిలో ఎన్ని మ్యాచ్‌లు భారత్ గెలిచిందో, ఎన్ని ఓడిపోయిందో తెలుసుకోండి. ఇక్కడ అతని కోచింగ్‌లో టెస్ట్ సిరీస్‌ల రికార్డు కూడా ఇచ్చాం. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో భారత క్రికెట్ జట్టు ఇప్పటివరకు మొత్తం 19 టెస్ట్‌లు ఆడింది. వీటిలో టీమ్ ఇండియా కేవలం 7 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. దక్షిణాఫ్రికాతో గువాహటిలో ఓడిపోవడం గంభీర్ కోచింగ్‌లో భారత్‌కు 10వ ఓటమి. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో దక్షిణాఫ్రికాతో భారత్‌కు ఇది ఆరో టెస్ట్ సిరీస్. న్యూజిలాండ్‌తో భారత్ స్వదేశంలో 0-3తో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది, ఆ తర్వాత దక్షిణాఫ్రికా కూడా టీమ్ ఇండియాను భారత్‌లో క్లీన్ స్వీప్ చేసింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-2తో సమం చేసింది, ఆ తర్వాత వెస్టిండీస్‌ను స్వదేశంలో 2-0తో ఓడించింది. కానీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ జట్టు దక్షిణాఫ్రికా ముందు టీమ్ ఇండియా పూర్తిగా విఫలమైంది. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో ఆడిన 6 టెస్ట్ సిరీస్‌లలో 3 టీమ్ ఇండియా కోల్పోయింది. న్యూజిలాండ్‌తో 2024లో స్వదేశంలో 0-3తో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (2024-2025) సిరీస్‌ను 1-3తో కోల్పోయింది. ఇప్పుడు దక్షిణాఫ్రికా టీమ్ ఇండియాను భారత్‌లో ఓడించింది. గంభీర్ కోచింగ్‌లో టీమ్ ఇండియా స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ ఓటమి పాలుకావడం ఇది రెండోసారి.

# ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలి

**టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**

**ప్రజల నుంచి మద్దతు అద్భుతం: రోహిత్ శర్మ**




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించాలని ఉందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉన్నామని తన మనసులోని మాటను బయటపెట్టాడు. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకటన కార్యక్రమానికి సూర్యకుమార్ యాదవ్‌తో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత మహిళల వన్డే సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అప్‌కమింగ్ టీ20 టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ఐసీసీ నియమించింది. షెడ్యూల్ ప్రకటన సందర్భంగా హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించాడు. అందుకు సూర్య.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించాలనుకుంటున్నాం.'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఆస్ట్రేలియా చేతిలో మాత్రం ఖంగుతిన్నది. తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఈ క్రమంలోనే అదే మైదానంలో ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకునే యోచనలో తమ జట్టు ఉందని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ టోర్నీలో పాకిస్థాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియాతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. ఫిబ్రవరి 7న అమెరికాతో ముంబై వేదికగా జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. గ్రూప్-ఏ చాలా బాగుందని చెప్పిన సూర్యకుమార్ యాదవ్.. టీ20ల్లో ఎప్పుడు ఏ జట్టు బాగా ఆడుతుందో చెప్పలేమన్నాడు. ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లు సత్తా చాటితే ఫలితం మారిపోతుందని అని చెప్పుకొచ్చాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు తమ కుర్రాళు ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని సూర్య తెలిపాడు. ఆసియా కప్‌లో ఆ జట్టుతో తమకు మంచి అనుభవం దక్కిందని గుర్తు చేసుకున్నాడు. తమ ఫోకస్ ఎప్పుడూ క్రికెట్‌పైనే ఉంటుందని, ఇతర విషయాలను పట్టించుకోమని నవ్వుతూ బదులిచ్చాడు. ప్రపంచకప్‌లో పాక్‌తో పోరు మంచి మ్యాచ్ అవుతుందని చెప్పాడు. రోహిత్ శర్మ మాత్రం ఏ జట్టుతోనైనా పర్లేదని, కానీ భారత్ ఫైనల్ చేరాలని, విజేతగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలవాలని తాను కోరుకుంటున్నానని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ప్రత్యర్థి ఎవరనేది అనవసరమని టీమిండియా ఫైనల్ చేరడమే ముఖ్యమన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమికి ప్రతీకారం అవసరం లేదని, జరిగిందేదో జరిగిపోయిందని తెలిపాడు. సూర్యకుమార్ యాదవ్ బాధలో ఆసీస్‌ను ఓడించాలనే మాట అన్నాడని చెప్పాడు. హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించగా.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకుంటాం'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన రోహిత్ శర్మ గతం గతః అని, ఫైనల్లో ప్రత్యర్థి ఎవరా? అనేది అనవసరమని అభిప్రాయపడ్డాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ భారత్‌లో జరుగుతుండటం గొప్ప విషయం. బ్రాండ్ అంబాసిడర్‌గా కొత్త పాత్రలో ఈ టోర్నీతో అనుబంధం కలిగి ఉండటం చాలా సంతోషంగా ఉంది. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లకు నా శుభాకాంక్షలు. వారికి మంచి అనుభూతి దక్కాలని, భారతదేశ ఆతిథ్యాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ కోసం మా కుర్రాళ్లు ఉత్సాహంగా ఉన్నారు. భారత జట్టు తరఫున మైదానంలోకి దిగినప్పుడు ఆ భావోద్వేగం చాలా భిన్నంగా ఉంటుంది. సొంతగడ్డపై ఆడటం భిన్నమైన అనుభూతినిస్తోంది. ఒత్తిడి కూడా ఉంటుంది. కానీ ప్రజల నుంచి వచ్చే మద్దతు మాత్రం అద్భుతం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# ఫ్యాన్స్‌కు బాలయ్య 'డబుల్' ట్రీట్




బాలకృష్ణ ప్రస్తుతం హిట్ కాంబినేషన్ ను రిపీట్ చేస్తున్నాడు. తనకు ఇప్పటికే తనకు సింహా, లెజెండ్, అఖండ వంటి హిట్స్ ఇచ్చిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో నాల్గోసారి 'అఖండ 2 తాండవం' సినిమాతో పలకరించబోతున్నాడు. ఈ సినిమా డిసెంబర్ 5న ప్యాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ, భోజ్ పురి, అవథ్ భాషల్లో విడుదల కాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ అఖండ 2 తాండవం పై అంచనాలు పెంచేశాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీలో భారీ బిజినెస్ చేసినట్టు సమాచారం. అంతేకాదు బాలకృష్ణ కెరీర్ లో తొలి ప్యాన్ ఇండియా చిత్రం ఇదే కావడం గమనార్హం. ఓ హీరో సినిమా 65 యేళ్ల వయసులో ప్యాన్ ఇండియా లెవల్లో విడుదల కావడం అనేది మాములు విషయం కాదు. రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, మోహన్ లాల్ తర్వాత ఈ ఏజ్ లో ప్యాన్ ఇండియా వ్యాప్తంగా తన సినిమాను విడుదల చేసిన సీనియర్ హీరోగా బాలయ్య రికార్డులకు ఎక్కాడు. తాజాగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేస్తోన్న చిత్రంలో చారిత్రక పాత్రలో కనువిందు చేయబోతున్నాడు. ఈ మూవీలో బాలకృష్ణ మరోసారి డ్యూయల్ రోల్లో చేయబోతున్నట్టు తెలుస్తుంది. ఇద్దరు రాజులు కత్తితో పట్టుకున్న ఫోటో ను విడుదల చేశారు. వీరసింహారెడ్డి తర్వాత మరోసారి గోపీచంద్ మలినేనితో మరోసారి డ్యూయల్ రోల్ ఫార్ములాతోనే ఆడియన్స్ ముందుకు రాబోతున్నాడు. ఇక బాలయ్య, బోయపాటి శ్రీను విషయానికొస్తే.. వీళ్ల కాంబినేషన్ లో వచ్చిన అన్ని సినిమాల్లో బాలకృష్ణ డ్యూయల్ రోల్స్ చేయడం విశేషం. తాజాగా గోపీచంద్ మలినేని .. బాలకృష్ణ తో చేయబోతున్నది చారిత్రక నేపథ్యమున్న సినిమా. ఈ సినిమా పూజా కార్యక్రమానికి ఏపీ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరై స్క్రిప్ట్ ను నిర్మాతలకు అందజేశారు. బి.గోపాల్ తొలి షాట్ కు క్లాప్ కొట్టారు. బాలయ్య చిన్న కూతురు తేజస్విని కెమెరా స్విచ్చాన్ చేశారు. ఫస్ట్ షాట్ కు బాబీ, బోయపాటి శ్రీను, బుచ్చిబాబు సమిష్టిగా డైరెక్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి స్టార్ దర్శకులు, అనేక మంది నిర్మాతలు హాజరయ్యారు.



# ఆస్కార్ రేసులో మహావతార్ నరసింహా..!

సినీ ప్రపంచంలో సంచలనాన్ని రేపిన యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహా' విడుదలైన సమయంలో,భారత్‌లో యానిమేషన్ సినిమాలు పెద్దగా ఆదరణ పొందవని భావన ఉండేది. అయితే ఆ అంచనాలను పూర్తిగా తారుమారు చేస్తూ ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని అందుకుంది. అశ్విన్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని హెూం బలే సంస్థ సుమారు రూ.40 కోట్ల బడ్జెట్‌తో నిర్మించింది. థియేటర్లకు వచ్చిన వెంటనే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా, దేశవ్యాప్తంగా భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీర్ఘకాలిక ప్రదర్శనలో రూ.325 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అనేక రికార్డులను తిరగరాసింది. ఇప్పటికే తనదైన మార్క్ వేసుకున్న 'మహావతార్ నరసింహా' ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది ౹ అదే ఆస్కార్ రేసులో ప్రవేశించడం. ఇటీవల ప్రకటించిన ఆస్కార్ ప్రాథమిక జాబితాలో ఈ చిత్రానికి స్థానం దక్కింది. యానిమేషన్ విభాగంలో మొత్తం 35 చిత్రాలు నామినేషన్ కోసం పోటీపడుతున్నాయి. ఆ జాబితాలో 'మహావతార్ నరసింహా' కూడా ఉండటం గర్వకారణం. ఈ 35 చిత్రాల్లోంచి ఒక్కటిని అధికారిక నామినేషన్ కోసం ఎంపిక చేస్తారు. ఆ ఎంపికలో 'మహావతార్' నిలిస్తే, ఇండియా నుంచి ఆస్కార్ నామినేషన్‌కు ఎంపికైన తొలి యానిమేషన్ చిత్రం అనే చరిత్ర సృష్టిస్తుంది. అంతేకాక, నామినేషన్ దశను దాటితే, అవార్డు అందుకునే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఎన్టీఆర్ సినిమా టైటిల్ డ్రాగన్ కాదా?




టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ – 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'డ్రాగన్ '. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ పాన్–ఇండియా మూవీపై సినీ వర్గాల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో 'కాంతార' బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ఫస్ట్ లుక్‌లు అభిమానుల్లో అంచనాలను ఆకాశానికి చేరాయి. అయితే, ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కు 'డ్రాగన్' అనే పేరు ఫైనల్ కాలేదని నిర్మాతలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ #NTR31. ప్రస్తుతం వర్కింగ్ టైటిల్ 'డ్రాగన్' అనే పేరు పెట్టారు. ఈ సినిమా 2024 చివర్లో అధికారికంగా అనౌన్స్ అయినప్పటికీ, ప్రిత్విరాజ్ సుకుమారన్, రాజమౌళి వంటి వాళ్లు 'డ్రాగన్' అని పలు సందర్భాల్లో ప్రస్తావించడంతో ఆ పేరే ఫైనల్ అన్న అభిప్రాయం ఏర్పడింది. దీంతో యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేస్తుందని ఇండస్ట్రీలో గట్టి నమ్మకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ మూవీ టైటిల్ ఫైనల్ కాలేదని నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ స్పష్టం చేశారు.తాజాగా నిర్మాత మైత్రి రవి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.." 'డ్రాగన్' కేవలం టెంటేటివ్ టైటిల్స్‌లో ఒకటి మాత్రమే. ఇంకా చాలా ఆప్షన్స్ పరిశీలిస్తున్నాం. మూవీ స్కేల్, ఎన్టీఆర్ క్యారెక్టర్ డిమాండ్‌కు తగ్గట్టు అంతర్జాతీయ స్థాయి టైటిల్ ఫిక్స్ చేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జోరుగా సాగుతోంది. ఆఫ్రస్ట్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాలో భారీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 2026లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది ఒక యూనివర్సల్ బ్లాక్‌బస్టర్ అవుతుందని టాలీవుడ్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.అయితే ఇప్పుడు మూవీ నిర్మాతల కామెంట్స్ తో ఇంతకీ సినిమా టైటిల్ ఏంటీ? అనే చర్చ మొదలైంది. ఇండస్ట్రీలో ఏ విషయం దాచాలని ప్రయత్నించినా.. బయటపడకుండా కాపాడటం చాలా కష్టం. ముఖ్యంగా మూవీ అప్డేట్స్, టైటిల్స్ విషయంలో మూవీ మేకర్స్ ఎంత జాగ్రత్త పడినా.. ఎప్పుడో ఒక్కసారి బయటపడుతునే ఉంటాయి. గతంలో కొరటాల శివ – మెగాస్టార్ చిరంజీవి కాంబో మూవీ ఆచార్య సినిమా టైటిల్‌ను, అధికారికంగా ప్రకటించే ముందే చిరంజీవి స్వయంగా ఒక ఈవెంట్‌లో పొరపాటున బయటపెట్టారు. వెంటనే సారీ చెప్పినా, అప్పటినుంచి "మెగా లీక్స్" అనే పదం ఇండస్ట్రీలో బాగా ప్రాచుర్యం పొందింది.



# చిన్న సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది



అఖిల్ రాజ్, తేజస్వినీ ప్రధాన జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' విడుదలైన వెంటనే ప్రేక్షకుల ప్రేమను సంపాదించి, థియేటర్లలో విజయవంతంగా దూసుకుపోతోంది. హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా విమ–ర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంటోంది. మొదటి రోజు నుంచే మంచి ఓపెనింగ్స్ నమోదవడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దృఢమైన స్థాయి సాధించింది. తాజాగా బయటకు వచ్చిన వసూళ్ల సమాచారం ప్రకారం, ఈ సినిమా మొదటి మూడ్రోజుల్లో రూ. 7.28 కోట్లు గ్రాస్ రాబట్టింది. ప్రత్యేకత ఏమిటంటే రోజు రోజుకు కలెక్షన్లు పెరుగుతూ వస్తుండటం. తొలి రోజు కంటే రెండో రోజు, రెండో రోజు కంటే మూడో రోజు కలెక్షన్లు మరింత మెరుగ్గా రావడం చిత్ర విజయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. డా. నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ భారీగా థియేటర్లలో విడుదల చేశారు. ఈ చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్వినీ రావ్‌తో పాటు శివాజి రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి, కవిత శ్రీరంగం తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.

# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం



ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరుగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో ఆన్‌లైన్ హింసపై అవగాహన పెంపొందించడం అని సమంత వివరించారు. డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు మరింత ప్రభావవంతమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తప్పనిసరిగా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు గర్వకారణమని సమంత పేర్కొన్నారు.

# రామ్‌ను లవ్ యూ అనేసిన భాగ్యశ్రీ


రెండ్రోజుల క్రితం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రా కింగ్ తాలూకా మ్యూజిక్ కాన్సర్ట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. రామ్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. మీరు కింగ్ ఆఫ్ హార్ట్స్... ఐ లవ్ యూ అంటూ అందరిముందు ఓపెన్ అయ్యింది. దాంతో భాగ్యశ్రీ – రామ్‌ల మధ్య ఏదో జరుగుతుందని జనాలు ఫిక్స్ అయ్యారు. ఇంత జరుగుతున్నా రామ్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిచ్చింది. తాజాగా భాగ్యశ్రీ భోర్సేతో ప్రేమాయణంపై రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రా కింగ్ తాలూకా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఛానెల్‌తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 16 ఏళ్లకే కెరీర్ ప్రారంభించారు, చాలామంది హీరోయిన్స్‌తో వర్క్ చేశారు. ఇప్పటి వరకు మీ గురించి ఒక్క రూమర్ లేదు.. కానీ ఈ ఫిల్మ్‌కు ఎందుకో రూమర్స్ బయటికొచ్చాయని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి రామ్ స్పందిస్తూ.. ఈ సినిమాకు పాట రాసినప్పటి నుంచి ఇది స్టార్ట్ అయ్యింది. లేకపోతే ఎందుకు స్టార్ట్ అవుతుంది. ఇప్పటి వరకు పాట రాయలేదు, ఫస్ట్ టైం పాట రాశా. ఈ సాంగ్ రాసేసరికి హీరోయిన్ ఎంపిక కూడా జరగలేదని రామ్ తెలిపారు. దాంతో భాగ్యశ్రీ భోర్సేతో తాను డేటింగ్ చేస్తున్నట్లుగా వస్తున్న ఊహాగానాలకు రామ్ పోతినేని చెక్ పెట్టినట్లయ్యింది. కాగా కెరీర్‌లో చాలా మంది హీరోయిన్లతో వర్క్ చేసినప్పటికీ రామ్ గురించి పెద్దగా ఎలాంటి రూమర్స్ రాలేదు. అలాంటిది భాగ్యశ్రీ భోర్సేతో ఆయన డేటింగ్ చేస్తున్నాడంటూ వార్తలు రావడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. దీనికి కారణాలు లేకపోలేదు. రామ్, భాగ్యశ్రీలు పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలలో బ్యాక్‌గ్రౌండ్, వస్తువులు ఒకేలా ఉండటంతో వీరిద్దరి మధ్య ఏదో జరుగుతుందన్న రూమర్స్‌కు బలం చేకూరేలా చేశాయి. ఇక ఎన్నడూ లేని విధంగా రామ్ పోతినేని రచయితా మారి ఈ సినిమా కోసం ఓ సాంగ్ కూడా రాశాడు. ఇది భాగ్యశ్రీని ఉద్దేశించి రాసినదేనని గాసిప్స్ వైరల్ అయ్యాయి.

Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**

# అన్ని వర్గాల అభ్యున్నతికే రాజ్యాంగం దోహదపడుతుంది

- పట్టణంలో, పల్లెల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- రాజ్యాంగం వల్లే సమసమాజం నిర్మాణం

**నేటి సాక్షి - లక్సెట్టిపేట(రేగుంట ప్రసాద్) నవంబర్ 26 :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాత కొమ్ముగూడెం లో రాజ్యాంగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల అభ్యున్నతికే రాజ్యాంగం పని చేస్తుందని, రాజ్యాంగం రక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని, రాజ్యాంగం ద్వారానే సమసమాజం నిర్మాణం సాధ్యమౌతుందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దిలీప్ అన్నారు. రాజ్యాంగం ఆమోదం పొందిన రోజును పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందడంతో అందరికీ సమాన హక్కులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సృజన్, ప్రసాద్, , ప్రశాంత్, పౌలు, సత్తయ్య, బి. ప్రసాద్, రాజయ్య, వెంకటేష్,అరుణ్,ప్రవీణ్, సోమూ,అనిల్ అంబేద్కర్ అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# నైపుణ్యాలే విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయిస్తాయి



- విసి డా. హెచ్. వినోద్ భట్
- అపోలో యూనివర్సిటీలో ఐబీఎం-ఇండస్ట్రీ లెర్నింగ్ నెట్‌వర్క్ శిక్షణ ప్రారంభం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, నవంబర్ 26: ది అపోలో యూనివర్సిటీలో బుధవారం ఐబీఎం-ఇండస్ట్రీ లెర్నింగ్ నెట్‌వర్క్ శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ%ౌ% వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలే విద్యార్థుల భవిష్యత్తును నిర్మిస్తాయని స్పష్టం చేశారు. కేవలం డిగ్రీలు సరిపోవని, ప్రాక్టికల్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, పరిశ్రమలకు సరిపోయే ఆధునిక స్కిల్స్ ప్రతి విద్యార్థి లో పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఐబీఎం వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు విద్యా రంగం-పరిశ్రమల మధ్య కీలక వంతెనగా నిలుస్తూ, విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల నైపుణ్యాలను అందిస్తున్నాయని వైస్ ఛాన్సలర్ అభినందించారు. ప్రస్తుతం అనేక ఐటీ సంస్థలు క్యాంపస్ నియామకాలను తగ్గిస్తున్నప్పటికీ, కృత్రిమ మేధస్సు మరియు ఆధునిక టెక్నాలజీల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని పేర్కొన్నారు. అపోలో యూనివర్సిటీ విద్యార్థులు ఈ ప్రత్యేక శిక్షణ ద్వారా ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలను సాధిస్తారన్న నమ్మకం ఉన్నట్లు డా. వినోద్ భట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డా. జే. జగదీశన్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డా. రామయ్య ఇతుమల్ల, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సేతురామ సుబ్బయ్య, ప్రత్యేక అతిథి డాక్టర్ దినకర్‌రెడ్డి ఎస్, ఐసిటి అకాడమీ టెక్నికల్ ట్రైనర్ పవన్‌కుమార్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డా. ఏ.బి. మంజు, డా. సంగీత ఎస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు నిర్వహించనున్న ఈ శిక్షణలో డేటా అనలిటిక్స్, ఐటీ టూల్స్, రియల్‌టైమ్ సమస్య పరిష్కారం, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం వంటి కీలక అంశాల్లో విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించనున్నారు.

# భారత రాజ్యాంగం అంటే కేవలం గ్రంథం కాదు

**కళ్యాణ్ భరత్**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 26 :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని YSRCP రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ ఆధ్వర్యంలో చౌడేపల్లి లోని వారి కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా MPTC శ్రీరాములు, పుంగనూరు నియోజకవర్గ SC విభాగ అధ్యక్షులు బ్యాంక్ రెప్ప పాల్గొన్నారు ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా"బి. ఆర్ అంబెడ్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా కళ్యాణ్ భరత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అంటే కేవలం గ్రంథం కాదు అని రాజ్యాంగం ఎంతో గొప్పది అని అన్నారు. 140 కోట్ల జనాభాకు ప్రజాస్వామ్యం అందించింది అని భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగం. ప్రాథమిక హక్కులు, లౌకిక వాదం మనకు రాజ్యాంగం నుంచి కల్పించబడ్డాయి అని మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు ఆదర్శం గా ఉండటం భారతీయులు గా మనకు ఎంతో గర్వకారణం అన్నారు .ఈ మన భారత రాజ్యాంగం భారతీయుల ఆత్మ మరియు వారి జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం అని. భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది అన్నారు భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించింది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో కూడా నిర్దేశిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునా,డిష్ సూరి, నాగేంద్ర,చాంద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర కీలకం



- ప్రతి పౌరుడిగా రాజ్యాంగ విలువలను గౌరవించి దేశాభివృద్ధికి కృషి చేయాలి
- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలోతో ఘన నివాళులు
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ప్రతి పౌరుడిగా రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, అందులో పోలీస్ శాఖ కీలక పాత్ర గురించి పోలీస్ సిబ్బందికి వివరించారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవం లేదా "సంవిధాన్ దివస్"గా జరుపుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చి భారతదేశాన్ని గణతంత్ర రాజ్యంగా మార్చిందన్నారు. 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని భర్తీ చేసి, భారత సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా స్వతంత్ర రాజ్యాంగాన్ని తయారు చేయడం అవసరమైందన్నారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని చైర్మన్‌గా నియమించి ముసాయిదా కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ 60కి పైగా దేశాల రాజ్యాంగాలను విశ్లేషించి తుది ముసాయిదాను సిద్ధం చేసిందన్నారు. పరాయి పాలన నుంచి విముక్తి తరువాత మన దేశానికి తగిన విలువలను ప్రతిబింబించే ఈ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య లిఖితపూర్వక రాజ్యాంగంగా నిలిచిం దన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వేచ్ఛకు, రక్షణకు, ప్రజా హక్కులను లిఖితపూర్వ కంగా నిర్ధారిస్తూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా "ప్రజలే సార్వభౌ ములు" అనే సూత్రాన్ని ప్రకటించి ందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం సాధనంగా రాజ్యాంగాన్ని మలిచారని తెలిపారు. అప్పటి నుండి పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల్లో రాజ్యాంగ పీఠిక పఠనం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకువెళు తున్నారన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజంలో శాంతి-భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణతో పాటు పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుత సేవలు అందించాల్సిన గొప్ప బాధ్యత పోలీస్ శాఖపై ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ వి. శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఏ.రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఆర్. అహ్మద్ జానీ, అద్దంకి టౌన్ సీఐ ఏ. సుబ్బరాజు, అద్దంకి రూరల్ సర్కిల్ సీఐ డి. మల్లికార్జునరావు, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో అపశృతి



**నేటి సాక్షి, కోడిమ్యాల నవంబర్,26, కొడిమ్యాల :** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఈ నెల 23 నుంచి ప్రారంభం కాగా మంగళవారం రాత్రి దేవుని కళ్యాణం జరుగుతుండగా, తిప్పర వేణి నాగరాజు, 12 సంవత్సరాల కూతురు మధుశ్రీ, తోటి స్నేహితులతో ఆడుకుంటూ ఉండగా ఆమె మెడకి లూజ్ కనెక్షన్ ఉన్న కరెంటు వైర్ తగలడంతో, పడిపోతానేమో అన్న భయంతో పాప స్టీలు రాడును పట్టుకోగా కాళ్ళకి చెప్పులు లేవడంతో కరెంటు షాక్ కొట్టి మధు శ్రీ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అప్పటిదాకా దేవుని ఎదుర్కోలులో ఆటపాటలతో, కొలలాడుతూ డాన్సులు చేస్తూ సంతోషంగా ఉన్న పాప హఠాత్తుగ ఉలుకు పలుకు లేకుండా పడిపోవడంతో తండ్రి పలువురు స్థానికులు హాస్పిటల్ కు తరలించగా, పాప అప్పటికే చనిపోయింది అని డాక్టర్ చెప్పడంతో, ఊరంతా కన్నీటి సంద్రంలో మునిగిపోయింది, రాత్రి అదే సమయంలో మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి పంచనామా నిమిత్తం తీసుకెళ్లారని స్థానికులు తెలిపగా, మధు శ్రీ మృతికి అసలు విషయాలు ఏంటి అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

# అంబేద్కర్ విగ్రహానికి ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 26 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గోటూరు గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగం నవంబర్ 26 -1949 అమల్లోకి వచ్చిన సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతృత్వలను హక్కులను తెలియజేస్తూ రూపొందించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన విగ్రహానికి పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి..ఎస్.పి నారాయణపేట జిల్లా అధ్యక్షులు భోదిగల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కే.బాలరాజ్ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సుక్కల రాజ్ కుమార్ సంఘ సభ్యులు పి రాజేష్ కుమార్, పి శ్రీను యాసిన్ ఖాన్, జి రామాంజనేయులు,జి కృష్ణ బి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్

**గ్రామాలలో ఫ్లెక్సీల తొలగింపు**



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 26 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల సందర్భంగా బుధవారం నాడు ఎన్నికల కోడ్ను ప్రకటించింది. ఎన్నికల కోడ్ సందర్భంగా మరికల్ ధన్వాడ మండలాల్లోని వివిధ గ్రామాలలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆదేశాల మేరకు తొలగించే కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రాల్లో ఉన్న విగ్రహాలను మూసివేసే కార్యక్రమాన్ని సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించకపోవటం బాధాకరం

- అన్ని గ్రామాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జరిపేలా అధికారులు చర్యలు తీసుకోకపోవటం బాధాకరం
- ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి, (కర్లపాలెం) :** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటాలతో రాజ్యాంగ ఆమోద దినో త్సవాన్ని గతంలో నిరహించినట్లు నిర్వ హించకపోవటం చాలా బాధాకరం అని తాండ్ర సాంబ శివరావు అన్నారు.రాజ్యాంగ దినోత్సవాన్ని వాడ వాడలా జరుపుకోవటం వలన ప్రజాప్రతినిధులకే కాకుండా అట్టడుగు ప్రాంతాలలో నివసించే ప్రజల నుండి కార్పొరేట్ స్థాయి దిగ్గజాల వరకు ముఖ్యంగా భారత దేశ యువతలో రాజ్యాంగం పట్ల అవగాహన పెరుగుతుంది. కానీ ఇటువంటి మహత్తరమైన కార్యక్ర మాన్ని ఏదో ఉడతా భక్తిగా నో నామ మాత్రంగానో జరుపుతున్న అధికారుల వైఖరిని తాండ్ర తీవ్రంగా ఖండిచారు.కర్లపాలెం మండల పరిషత్ లో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఎంపీడీఓ అధ్వర్యంలో జరిపినట్లు సోషల్ మీడియా ద్వారా తెలుసుకొన్నాను అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అలా జరపటం సంతోష దాయకమే, కానీ మండల పరిషత్ పాలక మండలి సభ్యులకు తెలియ జేయకుండా కనీసం ఆహ్వానించకుండా అధికారులు ఇష్టానుసారంగా పరిషత్ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నాను.కర్లపాలెం మండలం లో అన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులు సాక్షిగా రాజ్యాంగ ఆమోద దినోత్సవాలను కనుల పండుగగా జరుపుకుని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించే సంస్కృతిని కొనసాగిస్తూ కర్లపాలెం మండల అభివృద్ధి అధికారి ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలియ జేయగలరా. ఒక వేళ అలాంటి సర్క్యులర్ గానీ ఆదేశాలు గానీ ఇచ్చి ఉంటే తెలియ జేయగలరు. ఎంపీడీఓ ఒక వేళ ఆదేశాలు ఇచ్చి ఉంటే



పంచాయతీలలో సచివాలయాలలో ఎందుకు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జరపలేదో తెలపగలరా అని ఎంపీటీసీ తాండ్ర అన్నారు.

# ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగం భారత రాజ్యాంగం

ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా, (కర్లపాలెం) :** ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగం భారత రాజ్యాంగం అని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు.ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ప్రతి ఒక్కరూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి టి శ్రీదేవి,సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, సూపర్టెండెంట్ రజని,డిప్యూటీ ఎంపీడీఓ పద్మావతి,వ్యవసాయాధికారి సుమంత్ కుమార్,హౌసింగ్ ఏ ఈ సాహితీ ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరికల్ లో శ్రీ వాసవి ఫార్మాసి ప్రారంభం




**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 26 :** మరికల్ మండల కేంద్రంలోని రైచూర్ రోడ్ లో గల నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వాసవి ఫార్మసి ని బుధవారం నాడు ప్రారంభించారు. ఈ ఫార్మసీలో ప్రతి ఐటెం ఉందని ఫార్మాసిదారులు వివరించారు. అనంతం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీనివాసులు ప్రభాస్, మురళీధర్ రెడ్డి గోపాల్ రెడ్డి నరసింహులు శెట్టి సత్యనారాయణ శెట్టి కృష్ణయ్య శెట్టి రాఘవేంద్ర శెట్టి సురేష్ శెట్టి మురళీధర్ రెడ్డి గోపాల్ రెడ్డి,నరసింహులు శెట్టి, సత్యనారాయణ శెట్టి, కృష్ణయ్య శెట్టి,రాఘవేంద్ర శెట్టి, సురేష్ శెట్టి, డాక్టర్ దివ్య, మెడికల్ సంఘం అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకలు

అయ్యప్ప స్వామి ఆలయంలో.....



**నేటి సాక్షి, ధర్మారం (నవంబర్ 26) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని హరిహరసుత శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్యస్వామి షష్టి (జన్మదినోత్సవ) వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా స్వాములు భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం ఆలయంలో గోమాతను పసుపు, కుంకుమలతో అలంకరించి గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి ఆలయ వ్యవస్థాపకులు తాటిపల్లి సునీత-ఈశ్వర్, ఆలయ పూజారి బీవి నర్సింగా రావు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# శాశ్వత షాపులు నిర్మాణం తర్వాతే షాపులు తొలగించండి



- జిల్లా కలెక్టర్ కు కోరిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్
- వ్యాపారులకు నష్టం కలగకుండా చూస్తామని కలెక్టర్ హామీ

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** సూర్యలంక సముద్ర తీరం వద్ద శాశ్వత షాపులు నిర్మించి షాపులు ప్రస్తుతం ఉన్న వారికి కేటాయించిన తర్వాతే అభివృద్ధికి అడ్డంగా ఉన్న షాపులను తొలగించాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. సూర్యలంక సముద్ర తీరం వద్ద గల దుకాణాలు తొలగింపుతో జీవనోపాధి కోల్పోతున్న వ్యాపారస్తుల సమస్యలను స్వయంగా సూర్యలంక వెళ్లి అడిగి తెలుసు కున్నారు.వారు తెలిపిన సమస్యలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి షాపుల వారి తరుపున వినతి పత్రం అందజేశారు. వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం అన్నం సతీష్ కలెక్టర్ తో మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరం వద్ద షాపుల వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం ఉన్న షాపులను తొలగించకుండా నూతనంగా నిర్మాణాలు చేపట్టి ప్రస్తుతం వ్యాపారాలు చేసుకునే వారికి నూతన షాపులు కేటాయించిన తర్వాతే ప్రస్తుతం ఉన్న షాపులను తొలగించుకోవాలన్నారు.ప్రస్తుతం పంచాయితీకి ఏ విధంగా అయితే అద్దెలు చెల్లిస్తున్నారో అదే రీతిలో నూతన షాపులకు కూడా అద్దెలు కేటాయించి వారికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. షాపుల వారి పూర్తి వివరాలను సేకరించుకునేందుకు స్థానికంగా ఉన్న సమస్యలను పూర్తిగా తెలుసుకునే విధంగా ఒక కమిటీని నియమించి కమిటీ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. గత 40 సంవత్సరాలుగా సూర్యలంక తీరం వద్ద చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న వారిని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సూర్యలంక సముద్ర తీరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 97 కోట్లు నిధులు కేటాయించడం శుభపరిణామం అన్నారు. అభివృద్ధి చేయడం ఎంతో ముఖ్యమని అభివృద్ధిలో భాగంగా పేదలను కూడా గుర్తుపెట్టుకుని వాళ్ళ జీవన ఉపాధికి నష్టం కలగకుండా చూసుకోవలసిన అంశం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఎవరివైనా నివాస స్థలాలు పోతుంటే వారికి పక్క స్థలాలు చూపించి వారిని కాలి చేయించాలని చెప్పారు.సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కమిటీని వేసి పరిస్థితులు పూర్తిగా తెలుసుకొని వ్యాపారులకు నష్టం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత

- దానికనుగుణంగా నడుచుకోవాలి.....
- పేట అదనపు ఎస్పి ఎండీ రియాజ్ హుల్ హక్...

**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 26 :** 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని, అందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని అంగీకరించిన రోజుగా జరుపుకుంటామని అదనపు ఎస్పి ఎండీ రియాజ్ హుల్ హక్ తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ పీఠిక ను పోలీస్ అధికారులు సిబ్బంది అందరు చదవడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారంకంగా ఆమోదించినందున ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది అప్పటినుంచి మనం గణతంత్ర దేశంగా మారం అని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని తెలిపారు. భారత



రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ఇది ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభాత్రత్వం, వంటి హక్కులను అందిస్తుంది అని తెలిపారు. ఈరోజు మన హక్కులు బాధ్యతలు గుర్తు చేసుకోవాలని భారత రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుకోవాలని, రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత దానికనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, శివశంకర్, నరేష్, పురుషోత్తం, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




- డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని డాక్టర్ వై.ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెదురుకుప్పంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన దేశ రాజ్యాంగాన్ని స్వీకరించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అన్నపూర్ణ శారద అధ్యక్షతన జరిగిన ఈ సభలో, అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. డాక్టర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగ పరిషత్ దీనిని రూపొందించడానికి రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం తీసుకుంది. మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను అందించింది. యువతరం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులపై తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలి" అని ఉద్బోధించారు. ఆర్థిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ కె.పాండ్య రాజ్ రాజ్యాంగంలోని ముఖ్య లక్షణాలు, సవరణల ప్రాముఖ్యత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన 'సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర' అనే పదాల చారిత్రక నేపథ్యాన్ని గురించి తెలియజేశారు.చివరగా,అందరూ ఏకగ్రీవంగా రాజ్యాంగ పీఠికను పఠించి, దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు రాజ్యాంగంపై పెంపొందించిన చివరగా కళాశాల నుండి భారతం మెట్ట సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
27 నవంబర్ 2025


# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిద్దాం: జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమ-ర్థవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యా%శీ% గా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శ్రీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు RSI లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రియదర్శిని జూరాల భూ నిర్వాసితుల తో ముఖాముఖి





- ప్రియదర్శిని జూరాల భూ నిర్వాసితుల తో ముఖాముఖి అయిన రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 26 :** ప్రియదర్శిని జూరాల, సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్ల భూ నిర్వాసితులతో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు ముఖాముఖి అయ్యారు. బుధవారం నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ భూమి నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. రైతులు తాము పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించారు. రైతులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని వారికి భరోసానిచ్చారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన మంత్రులు సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్లను అలాగే జూరాల బ్యాక్ వాటర్ ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎన్నికల కోడ్ - ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను,పోస్టర్లను వెంటనే తీసివేయాలి -జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్
- 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తింపు పటిష్ట బందోబస్తు : ఎస్పీ అశోక్ కుమార్
- మొదటి విడుతలో 7 మండలాలు, 122 గ్రామ పంచాయతీలు
- రెండవ విడుతలో 7 మండలాలు, 144 గ్రామ పంచాయతీలు
- మూడవ విడుతలో 6 మండలాలు,119 గ్రామ పంచాయతీలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్(పూరెళ్ల బాపు) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిప్యూటి ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ నిన్న సాయంత్రం ప్రెస్ రిలీజ్ చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను, పోస్టర్లను వెంటనే తీసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడుతలో కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాలు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్ పల్లి, వేములవాడ నియోజకవర్గంలోని 3 మండలాలు మేడిపల్లి, కథలాపూర్, భీమారంఫేజ్-1 లో మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ విడుతలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 జగిత్యాల, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, చొప్పదండి నియోజకవర్గంలో 2 మండలాలు మల్యాల, కొడిమ్యాల ఫేజ్-2 లో 144 గ్రామలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14 న ఎన్నికల నిర్వహణ మూడవ విడుతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి లకు సంబంధించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫేజ్-3 లో 119 గ్రామంలోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికల నిర్వహణ 3 నుండి 4 గ్రామ పంచాయతీలకు కలిపి క్లస్టర్ల వారీగా ఒక ఆర్వో, ఏఆర్వోలను నియమించామని, ఇందుకు సంబంధించి ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 2,89,702 కాగా, మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు. మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపధ్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ

గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు ఎన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రం- కలివి వనం



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** రాజ్ నరేంద్ర దర్శకత్వంలో నిర్మించిన చిత్రం కలివి వనం సేవ్ ఫారెస్ట్ సేవ్ లైఫ్ అనే నినాదంతో రూపొందించిన చిత్రం అని ముందుతరాలకు ఇది చాలా ఆలోచించేవిధంగా ఉంటుందని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు కొనియాడారు. బుధవారం స్థానిక శ్రీనివాస థియేటర్ ప్రదర్శిస్తున్న సందర్భంగా ఈ కలివి వనం చిత్రంలో నటించిన జగిత్యాలకు చెందిన న్యాయవాది నటుడు భూసారపు శ్రీనివాస్ గౌడ్ ను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని చిత్రాలలో నటించి జగిత్యాల జిల్లాకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, విశ్వ బ్రాహ్మణ సేవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సంకోజి వెంకట రమణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, పడాల సత్యం, జగిత్యాల జిల్లా పోపా కార్యదర్శిదండే గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్

## నవ్య బాలికల జూనియర్ కళాశాలలో




**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** స్థానిక పట్టణ నవ్య బాలికల జూనియర్ కళాశాల లో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా జరిగాయి. విద్యార్థినులు వివిధ రకాల తెలంగాణ వంటలను తయారు చేసి ప్రదర్శించారు. కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ , ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినులకు తెలంగాణ సాంప్రదాయ వంటలను పరిచయం చేయడం ద్వారా మన సంస్కృతిని కూడా కాపాడినట్లు అవుతుందని , మన తెలంగాణ వంటలపై విద్యార్థినులకు అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ,అధ్యాపకులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వో కనుకయ్య కు ఘన సన్మానం



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం నూతన ఎమ్మార్వోగా హుజురాబాద్ మండలం నుండి బదిలీ పై వచ్చిన కోడెం కనుకయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బోడ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ పని చేసిన ఎమ్మార్వో నరేందర్ హుజురాబాద్ బదిలీ పై వెళ్లారు. ఎమ్మార్వో ను సన్మానించిన వారిలో డిప్యూటీ తాసిల్దార్ ప్రణయ్ ,గిర్దవార్లు ప్రవీణ్ , రఘు ,సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్ , మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూపకర్తలు చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడవాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** రాజ్యాంగ రూపకర్తలు చూపిన దారిలో ప్రతి ఒక్కరు నడవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. బాపట్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము నందు భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిరు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సేవలు శాశ్వతముగా స్మరణీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయంలోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ కోడెం కనకయ్య



**నేటి సాక్షి గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్ ):** హుజురాబాద్ నుండి బదిలీపై గన్నేరువరం మండల తాసిల్దార్గా బాధ్యతలు చేపట్టిన కోడెం కనకయ్య గారిని బుధవారం నాడు మర్యాదపూర్వకంగా వారి కార్యాలను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జువ్వాడి మన్మోహన్ రావు గారు కంతాల కిషన్ రెడ్డి గొల్లపల్లి రవి దుగ్గల శ్రీనివాస్ సంధ్య వేణి రాములు , సంధ్య వేణి ప్రశాంత్ యాదవులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## భర్తను చంపిన భార్య

**భర్త నిత్య వేధింపులు భరించలేక కత్తితో హత్య చేసిన భార్య**



**నేటి సాక్షి - మల్లాపూర్ ( పెంబి మహేష్ ) :** నిత్యం అవమానకర మాటలు, మానసిక వేధింపులతో భర్తను భరించలేని భార్య... ఆ కోపావేశంలో కత్తి పట్టుకుని మెడపై దాడి చేసి హత్య చేసి, వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయిన ఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.

**నిత్య కలహాలు... మానసిక ఒత్తిడి :** మల్లాపూర్ లో నివసిస్తున్న పల్లికొండ మల్లయ్య (45), రాజు (40) దంపతుల మధ్య గత కొంత కాలంగా తీవ్రమైన కుటుంబ కలహాలు నడుస్తున్నాయి. మల్లయ్య తరచూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య రాజుతో దురుసుగా మాట్లాడేవాడు, అవమానకరమైన మాటలు అనేవాడు. ఎన్నిసార్లు బుజ్జగించినా మారని మల్లయ్య వల్ల రాజు తీవ్ర మానసిక ఒత్తిడికి గురైందని కుటుంబ సభ్యులు తెలిపారు. నిన్న రాత్రి కూడా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

**కత్తి దాడి... దారుణ హత్య :** బుధవారం ఉదయం మళ్లీ గొడవ మొదలైంది. మల్లయ్య మళ్లీ దుర్భాషలాడటంతో ఆవేశంలో ఉన్న రాజు వంటగది నుంచి కత్తి తీసుకొని భర్త మెడపై గట్టిగా దాడి చేసింది. గాయాలతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. రక్తమోడుతూ కుప్పకూలిన భర్తను చూసినా రాజు భయపడలేదు... వెంటనే ఇంటి నుంచి బయటకు వచ్చి మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి 'నేనే నా భర్తను చంపాను' అంటూ లొంగిపోయింది.

**'ఎన్నిసార్లు చెప్పినా వినలేదు... భరించలేక..:** ఆమె కోడలు లాస్య మీడియాతో మాట్లాడుతూ... 'అత్తయ్య ఎన్నిసార్లు అడ్డుకున్నా, బుజ్జగించినా మామయ్య వినేవాడు కాదు. నిత్యం తిట్టడం, అవమానించడం... అది భరించలేకనే ఈ రోజు ఇలా జరిగింద'ని కన్నీరు పెట్టుకుంది. సంఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న మల్లాపూర్ పోలీసులు స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టానికి తరలించారు. రాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసిన పోలీసులు... కుటుంబ కలహాలు, మానసిక వేధింపులే హత్యకు ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దారుణ ఘటనతో మల్లాపూర్ పట్టణమంతా కలవరంలో మునిగింది. కుటుంబ కలహాలు ఇంత దారుణానికి దారి తీస్తాయని ఎవరూ ఊహించలేదు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బర్తరఫ్ చేయాలి



- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని పద్మశాలి సమాజం డిమాండ్**
- **పద్మశాలి యువనేత పున్న కైలాష్ నేతకు అండగా గాజులరామారం పద్మశాలి సంఘం ఏకతాటిలో**

**నేటి సాక్షి గాజులరామారం, నవంబర్ 26 :** నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి పద్మశాలి యువ నాయకుడు పున్న కైలాష్ నేతకు అవకాశం ఉన్నవచ్చిన్న నేపథ్యంలో, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యవహారంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ గాజులరామారం పద్మశాలి సంఘం ప్రకటన విడుదల చేసింది. పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ, కైలాష్ నేత రాజకీయంగా ముందుకు రావడాన్ని అడ్డుకునేందుకు "రాజకీయ ఈర్ష్యతో చర్యలు తీసుకుంటున్నారని" ఆరోపించారు. ఈ చర్యలు సమాజం అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి పద్మశాలికి ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ "పద్మశాలి సమాజం నుండి ఎదుగుతున్న ప్రతిభావంతుల నాయకులను ఓర్చుకోలేని స్వార్థపూరిత, అగ్ర వర్గాల నేతల వైఖరి అసహన దృక్పథానికి నిదర్శనం. మన నాయకుల ఎదుగుదలకు అడ్డుపడే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం" అని పేర్కొన్నారు. అదే సందర్భంగా పున్న కైలాష్ నేతకు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాజకీయాలకు అతీతంగా సమాజం ఐక్యంగా ఉండి, పద్మశాలీల రాజకీయ ప్రగతిని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. సంఘం నేతలు రాష్ట్ర కాంగ్రెస్ హైకమాండ్‌కి పిలుపునిస్తూ, "పద్మశాలి సమాజం భావాలను గౌరవించాలి. మనస్ఫూర్తిగా పనిచేస్తున్న నాయకులపై అన్యాయ ఆరోపణలు, కుట్రలు సహించబోవు" అని తెలిపారు. పద్మశాలి సమాజం హక్కులకూ, పద్మశాలి యువ నేతల ఎదుగుదలకు అడ్డుపడే చర్యలను భవిష్యత్తులో కూడా ఎదుర్కొంటామని హామీ ఇచ్చారు.

# శ్రీకృష్ణ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ వైభవం

- **ఘనంగా పెదగొల్లపాలెం లో శ్రీకృష్ణ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ వైభవం**
- **ప్రత్యేక పూజలు చేసిన భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** జాతి, మత, కులలకే కాకుండా 84లక్షల జీవ రాసులకు భగవంతుడు శ్రీ శ్రీకృష్ణుడు అనిభారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. బాపట్ల జిల్లా, బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలో శ్రీ రాధాసమేత శ్రీకృష్ణ స్వామివారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం భక్తి భావం నిండిన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ పూజా, ఆశీర్వాద కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమాజానికి శాంతి, అభివృద్ధి చేకూరాలని, ప్రతి ఇంటా సౌఖ్యం నిండాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నా" అని తెలిపారు. ఉత్సవ ప్రాంగణానికి భారీ సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు తరలివచ్చి స్వామివారి దివ్యదర్శనం చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించి ఆనందభరితులయ్యారు. భజనలతో, కీర్తనలతో, "గోవింద-గోపాల- కృష్ణయ్యా" నినాదాలతో గ్రామం అంతా ఉత్సాహంగా మారి పోయింది. తదుపరి గ్రామం లో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం నక్కల వెంకట స్వామి, సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల మాక్ అసెంబ్లీ అద్భుతం

- **భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల మాక్ అసెంబ్లీ అద్భుతం- ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**నేటి సాక్షి, గుంటూరు జిల్లా ప్రతినిధి :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమం అత్యంత అద్భుతంగా జరిగిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూప్రభుత్వ-ప్రతిపక్ష ధోరణులను, అసెంబ్లీ వ్యవహార శైలిని కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించిన విద్యార్థులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగ విలువలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి విద్యార్థికి చేరువ చేసేలా ప్రయత్నాలు చేస్తున్న మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాక్ అసెంబ్లీ వంటి విలువలు%-%విద్య కలయిక కార్యక్రమాలను ప్రతి ఏడాది విద్యార్థులతో నిర్వహించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ తరాలు విలువలతో కూడిన రాజకీయ రంగంలోకి రావాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షకు ఈ మాక్ అసెంబ్లీ అద్దంపడుతోందని గళ్లా మాధవి గారు పేర్కొన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే నైతిక విలువలు, ప్రాథమిక హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తుచేశారు. తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని, నేటి మాక్ అసెంబ్లీలో "నైతిక విలువలు - ప్రాథమిక హక్కులు" పుస్తకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విడుదల చేసినందుకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- **భారత రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు.. ప్రతి పౌరుడికి దక్కిన వాగ్దానం:- ప్రజాసంఘాల నాయకులు**



**నేటి సాక్షి 26 పాములపాడు :** మండల కేంద్రమైన పాములపాడులో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-నల్లమల.అబ్రహం, సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుడు-డాక్టర్ డి.నాగన్న, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కలబండి.నాగరాజు, ఎమ్మార్పీఎస్ & ఎంఎస్పి జిల్లా నాయకుడు కోట.ప్రభాకర్, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు. శంకర్ గౌడ్, మండల కో-అప్టెడ్ మెంబర్- సయ్యద్. ముర్తుజాఅలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు-సయ్యద్. షేక్షాఅలి, వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు-సయ్యద్ బాష, మాల మహానాడు నాయకుడు కే.బాలస్వామి, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి-డాక్టర్ బత్తుల. సంజీవరాయుడు, తదితర ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని తనం, కుల వ్యవస్థను రూపుమాపిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. దేశ పౌరులందరికీ పేరుపేరునా భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు న్నామన్నారు. కోట్లాది భారతీయుల ఆశయాలను, వారి హక్కులను, స్వేచ్ఛను, గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడేది మన భారత రాజ్యాంగం అని అన్నారు. పేదలైనా, ధనికులకైనా, ఏ కులమైన, ఏ మతమైనా అందరు కూడా రాజ్యాంగం దగ్గర సమానమే అని అన్నారు. రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు ప్రతి పౌరుడికి దక్కిన అరుదైన గొప్ప వాగ్దానం అని అన్నారు. దేశ ప్రజలకు దశ-దిశ కల్పించిన పవిత్ర గ్రంథాన్ని తొలిచేలా చుట్టూ నేడు మతతత్వ బిజెపి పార్టీలు, దానికి మద్దతు ఇచ్చే పార్టీలు చెద పురుగులుగా చేరాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరూ కూడా భారత రాజ్యాంగాన్ని తినేసి, చరిత్రను రూపు మాపాలని చూస్తున్నాయన్నారు. సొంత రాజ్యాం గాన్ని లిఖించాలని కుట్రలు చేస్తున్నా యన్నారు. ప్రజల హక్కులను హరించి మత ఛాందసవాదాన్ని రెచ్చగొట్టాలని పన్నాగాలు పన్నుతు న్నాయన్నారు. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంతకాలం ప్రజల హక్కులు సురక్షితం ఉంటాయన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ దేశ పౌరులుగా ప్రతిజ్ఞ చేస్తున్నాం మని రాజ్యాంగంపై జరిగే దాడిని ఎదుర్కోవడం, రక్షించడంలో మొదటి స్థానంలో నిలబడటం నా కర్తవ్యం అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. రాజ్యాంగాన్ని మార్చే ఎలాంటి కుయుక్తులను అనుమతించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు జి.సాయికృష్ణ, ఎమ్మెస్పి మండల నాయకుడు జే.శ్రీనివాసులు, వైయస్సార్సీపి మండల నాయకుడు మురహరి. రాజన్న, బాలకచెర్ల ఉపసర్పంచ్-నరసింహులు గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల. మోహన్, కొత్తపల్లి నాయకుడు బలరాం, టిడిపి నాయకుడు సుంకన్న, శివుని పార్టీ నాయకులు బాలయ్య, ఏసన్న, వికలాంగుల సంఘం అధ్యక్షుడు శీలం.శ్రీనివాస్, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్. షర్ఫుద్దీన్ అలి, మాల మహానాడు మండల నాయకుడు- ఎస్.యేసన్న, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
27 నవంబర్ 2025


# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి

- **గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలి**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మిని సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు, వాల్‌పోస్టర్, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు.జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సంహకరించాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల విభాగం మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు



- **అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే.. గిత్త. జయసూర్య**

**నేటి సాక్షి 26 నందికొట్కూరు:** నందికొట్కూరు మండలం శాతనికోట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగం రూపకల్పనలో డాక్టర్ అంబేద్కర్ గారి కీలక పాత్రను స్మరించుకున్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు పునాది వేసిన భారత రాజ్యాంగం కోట్లాది భారతీయులకు మార్గదర్శకంగా మారిందన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం అంబేద్కర్ గారు చేసిన అవిశ్రాంత కృషి ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.రాజ్యాంగం పట్ల ఆయన చూపిన అపరిమిత నిబద్ధత, దేశ ప్రజల అభ్యుదయానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ, యువత రాజ్యాంగ విలువలను ఆచరించి సమగ్ర భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పిలుపునిచ్చారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాదరెడ్డి, జనసేన నియోజకవర్గ నాయకులు రవికుమార్, గ్రామ మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగినది.

# అంబేద్కర్ ను స్మరించుకొని నిశ్చితార్థం జరుపుకున్న నూతన జంట

- **భారత రాజ్యాంగ దినోత్సవం రోజు అంబేద్కర్ ను స్మరించుకొని నిశ్చితార్థం జరుపుకున్న పేట ప్రభాస్ - అను ల నూతన జంట**
- **వేడుకలో పాల్గొన్న పలువురు అభినందనల వెల్లువ..**



**నేటి సాక్షి - మల్లాపూర్ ( పెంబి మహేష్ :** భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని దాన్ని రూపొందించిన మహనీయుడు బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ తన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నిశ్చితార్థం జరుపుకున్న నూతన జంట పేట ప్రభాస్ - అను లను పలువురు అభినందించారు. ఇంత గొప్ప ఆలోచనతో నిర్ణయం తీసుకున్న ఆ యువజంటను వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరు సంతోషంగా దీవించారు.బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యం పేట గ్రామంలో కొలువైన అంబేద్కర్ విగ్రహం వద్ద సంవిధాన్ దివస్ లో బాగంగా కోరుట్ల కు చెందిన తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ - సుకన్యల కుమారుడు పేట ప్రభాస్ విన్ ముత్యం పేట గ్రామానికి చెందిన సుద్దాల నాగయ్య - లక్ష్మి ల కూతురు అను వీరిద్దరూ నూతన జంట రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ మహాశయుడు దీవేనలు పొందాలనే నిర్ణయం తీసుకొని దాన్ని పాటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని దశదిశలా విస్తరించిన అంబేద్కరుడే మాకు ఆదర్శం అంటూ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని తనకు ఎన్నో అవకాశాలు వచ్చిన దేశ శ్రేయస్సే ముఖ్యమనుకున్న విశ్వజ్ఞానుడు తాను భారత రాజ్యాంగం రాయడం వల్లే దేశ పౌరులుగా మనం ఇంతటి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నామని ఇంత గొప్ప రాజ్యాంగ దినోత్సవం రోజున మేము నిశ్చితార్థం చేసుకోవడం గర్వం గా ఉందని తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, ఆకుల హన్మాండ్లు, ఎళిశెట్టి గంగారెడ్డి, ఇట్యాల రాజేందర్, కట్కూరి మల్లేష్, పెడిమల్ల రాజు, చెట్ పల్లి లక్ష్మణ్, యాటం అరుణ్, ఎస్ రాజయ్య, దికొండ మురళి, చిట్యాల లచ్చయ్య, రాజయ్య, రాజేష్ ,సుద్దాల ఆశయ్య, బాబులు, రాజ్ కుమార్, రంజీత్, రఘు, ఈశ్వర్, శ్రీనివాస్, విజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మానాలలో నువ్వా..? నేనా..? అనే పోటీ...!

- **ఇప్పటినుండే జోరుగా ప్రచారం.. విందులు..**
- **స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి..**
- **ఒకవైపు యువతను మచ్చిక చేసుకునే యత్నం..**

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :**ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటికే ఎవరికీ వారే వారి వారి పనుల్లో నిమగ్నమయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో ఎన్నికల వాతావరణం ఊపందుకున్నది. ఎక్కడికక్కడ స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి నెలకొన్నది. రేపోమాపో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేయనున్నరు. ఇప్పటికే గ్రామాల్లో బరిలో ఉండే వారి మద్దతుకోసం గ్రామంలో ముఖ్యమైన నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఆశావహులు పగలు, రాత్రి అని తేడా లేకుండా విస్తృత సమావేశాలు జరుపుతున్నారు. ఉమ్మడి మానాలలోని కొన్ని తండాలో ఇప్పటికే ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకున్నారు. మానాల గ్రామంలో నువ్వా..? నేనా..? అనే పోటీ నెలకొంది. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచేలా ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారు. ప్రజలు సైతం సానుభూతి వ్యక్తం చేస్తూ గెలిపిస్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఇక ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు పోటాపోటీగా అగ్రనేతలను కలిసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గ నాయకుల మద్దతు కోసం ఆశావహులు ఎవరికివారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం విశేషంగా శ్రమించిన నాయకులు పోటీకి ఆసక్తి చూపుతున్నారు.

## మద్దతు కోసం మందు పార్టీలు....

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీలో నిలిచేందుకు తహతహలాడుతున్న సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లో మందు పార్టీలు ఏర్పాటు చేస్తున్నారు. యువకులు, యువజన, కుల సంఘాల సభ్యులను ప్రలోభ పరిచేందుకు మందు పార్టీలను ఎర వేస్తున్నారు. మద్యం ప్రియులు సైతం అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ నిత్యం ముక్క, సుక్కతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల సందడి వాతావరణం నెలకొంది...

## పెరుగుతున్న పోటీ..

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ఆశావహులు నిన్నటి నుంచే తామంటే తాము బరిలో నిలుస్తున్నామంటూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటాపోటీగా ఆశావహులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంత ఖర్చయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచి తీరుతామని ప్రణాళికలను సైతం రూపొందించుకుంటున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు మాటామంతీ కలుపుతున్నారు. ఈసారైనా గెలిపించాలంటూ వేడుకుంటున్నారు...

## ప్రస్తుతం సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు..

అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జక్కుల లక్ష్మీ నర్సయ్య, తూమ్ రవీందర్, బుర్ర శంకర్ లు ఎవరికి వారే వారి పనుల్లో నిమగ్నమయ్యారు.

బిఆర్ యస్ పార్టీ నుంచి మాజీ వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని రాజేశం లు ఉండే అవకాశం ఉంది ఇక బీజేపీ నుంచి ఎవరు అనేది ఇప్పటి తేలలేదు...

# దేవాలయ మేనేజ్ మెంట్ నిర్లక్ష్యంతో బాలిక బలి



**నేటి సాక్షి, కొడిమ్యాల నవంబర్ 26 :** బుధవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామానికి చెందిన తిప్పర వేణి నాగరాజు తండ్రి పోచమల్లు, 38సం, ముదిరాజ్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన దరఖాస్తు మేరకు మంగళవారం కొడిమ్యాల, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు స్వామి వారి బ్రహ్మోత్సవాలలో కళ్యాణం జరుగుచుండగా రాత్రి సమయంలో సుమారు 10:45 గంటలకు, ఫిర్యాదు దారుని పెద్ద కూతురు తిప్పరవేణి మధు శ్రీ, 11సం, దేవాలయ మెట్ల వద్ద ఇతర చిన్నపిల్లల తో ఆడుకుంటుండగా దేవుని కళ్యాణం సందర్భంగా డెకరేషన్ కొరకు అమర్చిన లైటు కరెంటు వైర్లు మధుశ్రీ మెడకి తగిలి ఎలక్ట్రిక్ షాక్ తో మృతిచెందినదని, అందుకు దేవాలయ మేనేజ్మెంట్ యొక్క పర్యవేక్షణ లోపం, భద్రత, నిర్లక్ష్యంతో లైట్లు అమర్చిన వ్యక్తి అవసరమైన భద్రతా చర్యలను పాటించకపోవడం వల్ల తన కూతురు మధు శ్రీ ఎలక్ట్రిక్ షాక్ తో మృతి చెందినదని ఫిర్యాదు చేయగా, ఎస్సై సౌదం సందీప్,కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను కలిసిన అదనపు ఎస్పీ శ్రీ శేషాద్రిని రెడ్డి



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లాకు నూతనంగా కేటాయించిన జిల్లా అదనపు ఎస్పీ శ్రీ శేషాద్రిని రెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న...

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 26 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శుభాష్ నగర్ డివిజన్, అపురూప కాలనీలోని జనాప్రియ అపార్ట్మెంట్ లో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ముఖ్యతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అయ్యప్ప స్వాములు కూన శ్రీశైలం గౌడ్ ని ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు...

# శివ లింగ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ....

**మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్:**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 26 :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 లో వైభవంగా శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ లలితా త్రిపుర సుందరి సమేత మహా మృత్యుంజయేశ్వర(మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్య స్వామి శిఖర ప్రతిష్ఠా మహోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఈ మహోత్సవంలో భాగంగా జరిగిన శివ లింగం ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు,ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 8వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్ గార్లు పాల్గొని, నూతనంగా ప్రతిష్ఠించిన శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ... ఈ దేవాలయం భక్తులందరికీ ఆశీస్సులు అందించి, నిజాంపేట్ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



**నేటి సాక్షి : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నవంబర్ 26:** గాజులరామారం డివిజన్ పరిధిలో షణ్ముఖ పీఠం లో ప్రిస్టన్ ప్యాలెస్ వాస్తవ్యులు రామాచారి గారి మనుమరాలు అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి లి

# వైభవంగా గాయత్రి పరివార్ కలశ రథయాత్ర



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల: గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కలశ రథ యాత్ర శోభాయమానంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో ఎదురు వచ్చి కలశ రథానికి ఆహ్వానం పలికారు.గొల్లపల్లిలోని ముస్కు శామ్ సుందర్ రెడ్డి గార్డెన్ లో నవంబర్ 29,30 తేదీలలో 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులకు తెలిపారు. యాగంలో పాల్గొనాలనుకునేవారు సంప్రదాయ వస్త్రధారణలో రావాలని సూచించారు. యాగం అనంతరం ఉచిత ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. విశ్వశాంతి కోసం లోక కళ్యాణార్థం ఈ మహా యాగాన్ని అఖిల విశ్వ గాయత్రి పరివారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత ఏలేటి లింగారెడ్డి గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం పెట్టకపోతే కఠిన చర్యలు

- **ఎస్సీ బాలికల హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకపోతే కఠిన చర్యలు తప్పవు:- జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు..**



**నేటి సాక్షి 26 పాములపాడు :** మెనూ ప్రకారం భోజనం వసతులు కల్పించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు తెలియచేస్తామని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలో ఉన్న బాలికల వసతి గృహం తనిఖీ చేసి భోజనం కూరగాయలు తదితర విషయాలపై తనిఖీ చేసి ఈ సందర్భంగా లింగాల నాగరాజు మాట్లాడుతూ ఈరోజు మెనూ ఉదయం టిఫిన్ జీరా రైస్ కూరగాయల సాంబారు అయితే జీరా రైస్ లో జిలకర తప్ప ఏమీ లేదని అన్నం కూడా చితికిపోయిందని హాస్టల్ వర్కర్స్ నిర్లక్ష్యం చేయకుండా వంటలు మంచిగా చేయాలని పిల్లలు సంతృప్తిగా తినే విధంగా వంటకాలు ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం పిల్లలకు సన్న బియ్యం మంచి కూరగాయలు మెనూ ప్రకారం పెట్టి చదువులో పిల్లలను బాగా రాణించాలని ఆదేశాలిస్తే కొంతమంది వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తూ బయట పనులకే ప్రాముఖ్యత తీస్తున్నారని హాస్టల్లో ఉండకుండా బయట ప్రపంచానికి పరిమితమైతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు ఎలాంటి చెడ్డ పేరు రాకుండా హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.సరిగా కల్పించకపోతే వార్డెన్లపై జిల్లా కలెక్టర్ గారికి ఎమ్మెల్యే గారికి ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

# డాగ్‌స్క్వాడ్ దెబ్బకు..' కలప స్మగ్లర్ల' చిత్తు.!



- **రూ.1.82 లక్షల విలువైన టేకు కలప పట్టివేత**
- **రాయికల్ రేంజ్‌లోని బోర్నపల్లిలో సంచలనం!**

**నేటి సాక్షి - రాయికల్** రాయికల్ అటవీ రేంజ్ పరిధిలోని బోర్నపెల్లి అడవిలో గత మూడు నెలలుగా విలువైన టేకు చెట్లు నరికివేతకు గురవుతున్నాయన్న ఆరోపణలు నిజమైనట్టు ధృవీకరించింది అటవీ శాఖ. జన్నారం డాగ్‌స్క్వాడ్ సహకారంతో నిందితులను గుర్తించి రూ. 1,82,494 విలువైన టేకు కలపను పట్టివేసినట్టు రాయికల్ రేంజ్ అధికారి భూమేష్ బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**డాగ్‌స్క్వాడ్‌తో స్మగ్లర్ల ఇంటి వద్దకే!**

బోర్నపల్లి ఫారెస్ట్ ఏరియాలో టేకు చెట్లు నరికివేతకు గురవుతున్నాయని గుర్తించిన రాయికల్ రేంజ్ సిబ్బంది గత మూడు నెలలుగా రౌండ్లు వేసినా నిందితులు దొరక్కపోవడంతో జిల్లా అటవీ అధికారి (%ణఖీూ%) దృష్టికి తీసుకెళ్లారు. %ణఖీూ% ఆదేశాల మేరకు జన్నారం డాగ్‌స్క్వాడ్ బృందాన్ని రంగంలోకి దింపారు. చెట్లు నరికిన స్థలానికి చేరుకున్న డాగ్‌స్క్వాడ్ వాసన పసిగట్టి నేరుగా బోర్నపెల్లి గ్రామానికి చేరుకుంది. గ్రామంలో మోడి ఆంజనేయులు (45), జంగిలి గంగారాం (42) ఇండ్ల వద్దకు వెళ్లి నిలిచిపోయింది. వెంటనే సిబ్బంది ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా... వీరే ఆరు టేకు చెట్లు నరికినట్టు ఒప్పుకున్నారు. వీరిపై అటవీ చట్టం సెక్షన్ 20, 21/సి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు రేంజర్ భూమేష్ తెలిపారు.

**అటవీ రక్షణలో కొత్త పద్ధతులు**

'స్మగ్లర్లు ఎంత జాగ్రత్తగా ఉన్నా... డాగ్‌స్క్వాడ్ ముందు తప్పించుకోలేరు..ఇకపై అటవీ రక్షణలో ఈ కొత్త పద్ధతులను విస్తృతంగా అవలంబిస్తామ'ని రేంజర్ భూమేష్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అటవీ రక్షణలో సహకరించాలని, స్మగ్లర్ల గురించి సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ రేంజర్ పద్మ, సెక్షన్ అధికారులు మల్లన్న, విజయ్‌కుమార్, బీట్ అధికారి రత్నాకర్, వాచర్ బాపురావు తదితరులు పాల్గొన్నారు.

# బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 26:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా పేద మధ్య తరగతి ప్రజలు ఉండే ప్రాంతం కాబట్టి , ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో మేలు చేస్తాయని తెలియజేశారు.బి కేర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు భవిష్యత్తులో మా బి కే ఆర్ ఫౌండేషన్ తరపున ప్రజలకు మరెన్నో సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా బొంగునూరి కిషోర్ రెడ్డి పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరుష శైలం యాదవ్ నరసింహారెడ్డి - సాదు యాదవ్ గజ జగన్ ముదిరాజ్ రచ్చ నాయక్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మౌనిష్ యాదవ్ డివిజన్ యూత్ అధ్యక్షులు శివ తేజ సందీప్ రెడ్డి నాని నరేష్ మహేష్ సమీర్ హరీష్ హరిదాస్ వెంకన్న శ్రీనివాస్ మరియు కాలనీ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల భారత రాజ్యాంగం దినోత్సవం

- **ఖని లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భారత రాజ్యాంగం దినోత్సవం**




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రాజ్యాంగ దినోత్సవం ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓఝూ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ఎంతో విశిష్టమైనదని అన్నారు. చిన్న - చిన్న ప్రపంచ దేశాలు వారి రాజ్యగాల్ని మార్చు కుంటున్నా ఇంత సువిశాల భారతదేశాన్ని సమగ్రంగా ఉంచడంలో మన రాజ్యాంగం పాత్ర ఎంతో కీలకమైనది అన్నారు. రాజ్యాంగ రూపకల్పనకై విశేష కృషి చేసిన భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీయుడని, దార్శనికుడని కొనియాడారు. అందరూ రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించుకుని సమగ్రత కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ సాంబశివ రావు మాట్లాడుతూ...మన రాజ్యాంగ ప్రవేశిక రాజ్యాంగానికి ఆత్మ వంటిదని చెబుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ మరియు ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ లకు అందజేసిన మహత్తర ఘట్టం గురించి వివరించారు.రాజనీతి శాస్త్రం అధ్యాపకులు డా జి రామకృష్ణ మాట్లాడుతూ... రాజ్యాంగం జాతికి సమర్పించే గొప్ప సందర్భంలో అల్లాడి కృష్ణ మొదలగు వారు ఈ ఉత్కృష్ట రచన కోసం అంబేద్కర్ చేసిన కృషి ని మెచ్చుకుంటూ మాట్లాడిన ప్రత్యేక సందర్భాన్ని గుర్తు చేశారు. ఇందులో ప్రస్తుతం 2025 ప్రకరణలు (ఆర్టికల్స్), 470 భాగాలు, 15 షెడ్యూల్స్ తో విశిష్టత కలిగి ఉందని చెప్పారు. వీ ప్రసంగం తదనంతరం మొదటి సంవత్సరం విద్యార్థి దోమల ఓం ప్రకాష్ తయారు చేసిన రాజ్యాంగ ప్రవేశిక పోస్టును విడుదల చేసి డా జి రామకృష్ణ అందరితో భారత రాజ్యాంగ ప్రవేశికను ప్రతిజ్ఞ లా చెప్పించారు. కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా జి. సుబ్బారావు, లెఫ్టినెంట్ బి. తిరుపతి, డా. జి శారద, శ్రీమతి పి. సవిత, శ్రీ వి. ఆంజనేయులు, డా. ఏం నరేష్, డా. అజయ్ కుమార్, డా. ఏ సురేష్, కిరణ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ డా నరేష్, అధ్యాపకేతర సిబ్బంది కే శ్రీనివాస్, శ్రీమతి శ్రీలత, జలజా, సతీష్, షకూర్ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
27 నవంబర్ 2025


# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు






- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని......
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు......
- నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు......
- మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి.....

**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 26 :** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నారాయణపేట కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పి డాక్టర్ వినీత్ ,అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పిళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపధ్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు..సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలోహాడి.ఎస్.పి.మహేష్,నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక వ్యతిరేక కోడులన రద్దు చేయాలి




- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులన రద్దు చేయాలని డిమాండ్

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పై, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన కార్మిక సంఘాలు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ధర్నా లో ఏఐటీయుసి, ఐఎన్టీయుసి, సిఐటియు మరియు టిబిజికేఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్, ఎం.శ్రీనివాస్, టి.రాజిరెడ్డి, మాదాసు రాంమూర్తి, వడ్డెపల్లి శంకర్ లు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రసంగించారు. ముఖ్యంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సింగరేణి వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అర్జీ వన్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఏఐటీయుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఐఎన్టీయుసి నాయకులు సదానందం, సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్, ఆరెపెల్లి రాజమొగిలి , టిబిజికెఎస్ నాయకులు చెలకలపల్లి శ్రీనివాస్, చల్లా రవిందర్ రెడ్డి లతో పాటు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నెహ్రూ ఆలోచనా విధానమే దేశాభివృద్ధికి మూలం

- డా. ముఖ్వా రామారావు.
- ప్రతి విద్యార్థి చేతుల్లో రాజ్యాంగం ఉండాలి : డా.రాజు




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నెహ్రూ ఆలోచన విధానమే దేశానికి మార్గదర్శమని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ ముఖ్వ రామారావు అన్నారు. నెహ్రూ జయంతి నుండి 1949 నవంబర్ 26న రాజ్యాంగ ఆమోదించిన దినాన్ని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన నెహ్రూ ఆలోచన విధానం శాస్త్రీయ దృక్పథం అనే అంశం మీద పాఠశాల విద్యార్థుల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రాజ్యాంగ దినోత్సవం స్ఫూర్తిలో గ్రంథాలయ రీడర్స్ కు నిర్వహించిన రాజ్యాంగ అమలు తీరు, ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం మీద పెట్టిన వ్యాసరచన వకృత పోటీల బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముఖ్వ రామరావు మాట్లాడుతూ, నాటి దేశ చరిత్రను క్షుణ్ణంగా విద్యార్థులు చదవాలని రానురాను చరిత్ర వక్రీకరణకు గురవుతుందని, నెహ్రూ ఆలోచన విధానం గురించి విద్యార్థులు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సామాజిక వేత్త డాక్టర్ రాజు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి ఒక్క విద్యార్థి క్షుణ్ణంగా చదవాలని రాజ్యాంగాన్ని అవపాసన పట్టినప్పుడే హక్కులు విధులు బాధ్యతలు తెలుసుకుంటామని, భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు. మరో గ్రంథాల ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా, శాస్త్రీయ ధోరణిలో ఆలోచించి భవిష్యత్ కు బాటలు వేయాలని అన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు కన్సోలేషన్ విభాగంలో వరుసగా సాయి రక్షిత, ఆఫీసా, శివాని, అఖిల, మొదటి బహుమతి దేహశ్రీ రెండవ బహుమతులు మహేందర్, చంద్రిక, మూడో బహుమతి ఆయేషా సిద్ధికి స్పందన జయదీప్, ఉపన్యాస పోటీలలో తేజస్విని, అభిలాష్ రెడ్డి, శివాని, తదితర పాఠశాల చెందిన విద్యార్థులు గెలుచుకున్నారు. గ్రంథాలయ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి డాక్టర్ రాజు, చేతుల మీదుగా భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ ప్రసాద్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే కొండల్ రెడ్డి, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు ఉదయ కిరణ్మయి, సుధాకర్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధులకు జెరియాట్రిక్ ఉచిత వైద్య సేవలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (పాత బస్ స్టాండ్)లో శుక్రవారం నవంబర్ 28 వ తేది న ఉదయం 9 గంట ల నుండి ప్రత్యేక జెరియాట్రిక్ ఉచిత వైద్య సేవలు, కన్సల్టేషన్ కార్యక్రమాలను జిల్లా లోని వయో దికులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కోరారు. బుధవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్లు డయాబెటిస్, రక్తపోటు, గుండె, మూత్రపిండాలు, శ్వాసకోశ సమస్యలు, పక్షవాతం, మరియు మధుమేహం వంటి వృద్ధాప్య సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్స పొందవచ్చని, అలాగే, ఫిజియోథెరపీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని హరి అశోక్ కుమార్ వివరించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కుమ్మరిపల్లి మోడల్ స్కూల్ లో పోలీస్ కళాబృదం చేత అవగాహన కార్యక్రమం**




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో ఎస్ ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కళాబృందం వారు పోలీసు చట్టాలు షీ టీం సైబర్ నేరాల పట్ల అప్రమత్తత గాంజా నిర్మూలన రోడ్డు ప్రమాదాల పైన అవగాహన విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, డయల్ 100, అనేక పోలీసు చట్టాల పైన పోలీస్ కళాబృందం చేత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోలీసు కళాబృందం అనేక చట్టాల పైన పాటలు పాడడం జరిగింది మరియు ఈ సందర్భంగా ఎస్ ఐ ఉదయకుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని, సైబర్ నేరాల పట్ల మోసపోవద్దని చైతన్యంతో మెలగాలని, గొప్ప చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని విద్యార్థులకు చైతన్యపరిచినారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ..

**ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట -మహెూత్సవంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 26:** ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్, బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ ఫేజ్ 2 లోని శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే శ్రీ లలిత త్రిపుర సుందరీ సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహెూత్సవంలో పాల్గొన్న లిమాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి వీరారెడ్డి, ఆలయ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జూలకంటి లక్ష్మారెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
గురువారం
27 నవంబర్ 2025

# డిసిసి జిల్లా అధ్యక్షుడు నందన్నా కు శుభాకాంక్షలు

**తెలియజేసిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు**



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం డిసిసి అధ్యక్షునిగా ఎన్నికై తొలిసారిగా గొల్లపల్లికి వచ్చిన గాజంగి నందన్నను మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసాపురం రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి డిసిసి జిల్లా అధ్యక్షుడు శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు నేరెళ్ల రాజిరెడ్డి బుర్ర ఆంజనేయులు గౌడ్ గాజంగి రాజేశ్వరి సత్తన్న చిట్యాల గంగజమున నక్క మీనాక్షి గంగయ్య రాంప్రసాద్ ఎల్లంకి పద్మ రమేష్ అంకుష్ సుస్మిత్ రాపల్లి రవీందర్ వెంగారాపురం రవీందర్ పెద్ది సాంబయ్య బొంకూర్ విజయ్ దట్నూరు శ్రీనివాస్ చందోలి పరశురాములు ఆత్మకూరు స్వామి సునంద తదితరులు పాల్గొన్నారు

# నేడు తెలుగుగంగ నీటి సరఫరాలో అంతరాయం

**కమిషనర్ ఎన్.మౌర్య.**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరానికి నీటి సరఫరా చేయు తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ నిర్వహణ వలన గురువారం నగరంలో తెలుగుగంగ నీటి సరఫరా లో అంతరాయం ఉంటుందని నగరపాలక సంస్థ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ హెల్డ్స్ నిర్వహణలో భాగంగా యం.డి. పుత్తూరు పంప్ హౌస్, మంగళం పంప్ హౌస్ ల నందు ప్రధాన వాల్వులు దెబ్బతిన్నవి వాటిని మరమ్మత్తు పనులు చేయనున్నారు. కావున గురువారం ఒక్క రోజు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.


# ఆర్డిఓ తీరుపై మండిపడ్డ మీడియా ప్రతినిధులు...

**మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసిన తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్..**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) నవంబర్ 26 :** తిరుపతి ఆర్డిఓ కార్యాలయంలో చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ బూతుల పెంపు, మార్పు పై అని రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డిఓ రామ్మోహన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరుకావాలని రాజకీయ పార్టీ నాయకులు మీడియా ప్రతినిధులకు సమాచారం అందించారు. ఈ సమావేశం కవరేజ్ కోసం వెళ్ళిన మీడియాపై తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాను ఎవరు రమ్మన్నారంటూ ప్రశ్నించారు. రాజకీయ నాయకులు సమాచారంతో సమావేశానికి వచ్చామని మీడియా ప్రతినిధులు సమాధానమిచ్చినా పట్టించుకోని ఆర్డీవో మీడియా ప్రతినిధులు బయటకు వెళ్లాలంటూ ఆదేశించారు. ఆర్డీవో తీరుపై కంగుతున్న మీడియా ప్రతినిధులు సమావేశం మధ్యలోనే బయటకు వచ్చేసారు. మీడియా ప్రతినిధులకు కనీసం గౌరవం కూడా ఇవ్వని ఆర్డీవో తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు.

# కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ఏర్పాటు

**ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సమస్యలుంటే 9666234383 ను సంప్రదించాలి: జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ మరియు సహాయ కేంద్రంను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రారంభించారు.జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24 గంటల సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జిల్లా నోడల్ అధికారులుగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. నరేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ లను నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నోడల్ ఆఫీసర్లు బి. నరేష్, పి. నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు తోడుగా రైతన్నా..మీ కోసం టిడిపి

- **వార్తాల శ్రీనివాసులు యాదవ్,వార్తాల శివాయాదవ్, ఆధ్వర్యంలో అన్నదాతకు తోడుగా రైతన్నా మీ కోసం టిడిపి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి సూచనలు మేరకు తిరుపతి రూరల్ చిగురువాడ పంచాయతీ పరిధిలోని కొత్తూరులో టిడిపి నాయకులు వార్తాల శివాయాదవ్, వార్తాల శ్రీనివాసులు యాదవ్ లు రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు గ్రామీణ వ్యవసాయ అధికారి శివ జ్యోతి తోపాటు ఉదయాన్నే కొత్తూరు గ్రామంలోనిరైతుల ఇళ్ల వద్దకు వెళ్ళి ప్రకృతి సేద్యం, అగ్రిటెక్ విధానాలతో లాభాలు రైతులకు వ్యవసాయ గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికి వెళ్లి రైతులకు వివరించేందుకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు శాస్త్రీయ వ్యవసాయంతో రైతుకు గిట్టుబాటు అవుతుందని ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తే భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని రైతు బజార్లో ప్రకృతి వ్యవసాయం ఉ త్పత్తులకు మరింత ప్రమోట్ చేస్తుందని వారు తెలిపారు కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతులకు అండగా ఉ ంటుందని భరోసా తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, గ్రామ కమిటీ ఉ పాధ్యక్షులు నాగరాజు యాదవ్, గ్రామ కోశాధికారి రుద్రయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు గోపాల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు రఫీ, షైసా సహేబ్ , నరేంద్ర, వి భాస్కర్ యాదవ్,మల్లీశ్వర రెడ్డి, బాల యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# బెజ్జంకిలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం



**నేటి సాక్షి, బెజ్జంకి :** మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, రాజ్యాంగ పీఠికను సమిష్టిగా పఠించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విశిష్టమైన రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిన విషయాన్ని స్మరించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల పదకొండు నెలల పదెనిమిది రోజులు అహర్నిశలు శ్రమించి సంచలనాత్మక రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. అంబేద్కర్ మహనీయుని కృషి ఫలితంగానే పేద మరియు వెనుకబడిన వర్గాల ప్రజలు విద్య, వైద్యం, రాజకీయాలు మరియు ఉద్యోగాల్లో పురోగతి సాధిస్తున్నారని చెప్పారు. దేశ అత్యున్నత పదవులైన రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వంటి బాధ్యతల్లోనూ అవకాశాలు రావడం ఆయన మహోన్నత సేవకు నిదర్శనమని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు దీటి బాలనర్స్, ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జి చింతకింది పర్శరాములు, ప్రధాన కార్యదర్శి మోదుంపెల్లి రాజు, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మాసం బాబు, యువ నాయకులు ఉపులేటి శ్రీనివాస్, సింది మాదిగ గడ్డం కొమురయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 76వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

- **ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 76వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు**



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన్ నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, CPI జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, BSP జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, సీనియర్ హైకోర్టు న్యాయవాది గొర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు**

వేసి శుభాకాంక్షలు తెలిపారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి దిశానిర్దేశం చేసిన మహోన్నతుడని, ప్రపంచ మేధావిగా దళిత-బహుజనులకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దేశంలోని ప్రతి పౌరుడికి న్యాయం జరుగుతున్నదని, ఆయన రచించిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని అన్నారు. బాబాసాహెబ్ ఆశయాలు సమాజ అభివృద్ధికి పునాది కావడంతో, ప్రతి ఒక్కరు ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఇంకా కార్యక్రమంలోఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆకునూరి బాలఅంకుష్, గద్దల శశిభూషణ్, సింగరేణి ఎస్సీ%-%ఎస్టీ అసోసియేషన్ నాయకులు బొచ్చు శంకర్, శనిగరపు పోచయ్య, మహంకాళి శంకర్, దయాల్ శర్మ, ఉదయ్ కుమార్, మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు మాలెం మధు, సంఘం రామగుండం ఇన్చార్జి బొట్ల స్వామి, మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, కో-కన్వీనర్లు పంజా అశోక్, యాసల చిరంజీవి గొర్రె నర్సింగరావు, కొంకటి వెంకటేష్ పుల్లూరి మహేందర్, పొన్నగంటి రాజనర్సు, దాసరి రామస్వామి, పోగుల రంగయ్య, ఇండిపెల్లి రవీంద్రకుమార్, పెగడపల్లి నారాయణ, బూడిద సమ్మయ్య, మేకల సురేష్, పానుగంటి రాజలింగం, బాదే వెంకటేశం, దొమ్మటి శేఖర్, కలువల మహేందర్, జిలకర రామస్వామి, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శ్రీకాంత్, కనుక గణేష్, మహిళా నాయకురాలు ఇరుగురాల భాగ్యలక్ష్మి, దేవ భారతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియాలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఆర్జీ. 1 ఏరియా నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జియం కార్యాలయం నందు యస్ ఓ టు జియం చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగినది. సందర్భాన్ని పురస్కరించుకొని యస్ ఓ టు జియం చంద్ర శేఖర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉంది.అని పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు. సామాజిక, ఆర్థిక బేధాలు, వివక్ష లేకుండా ప్రజలను దేశంగా కలిపి ఉంచడంలో రాజ్యాంగానిది ఎంతో కీలక పాత్ర.గా ఉన్నాయని భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి ఏడాది నవంబర్ 26న నిర్వహిస్తారు. ఇందుకు కారణం.. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఈరోజు ఉన్న ప్రాధాన్యత అటువంటిది. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. 1950 జనవరి 26న భారత రాజ్యంగం అమలులోకి రాగా. ఆరోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే అంతకన్న రెండు నెలల ముందుగానే భారత రాజ్యంగ సభ రాజ్యాంగానికి ఆమోదం తెలిపిందని భారత రాజ్యాంగం అనగానే ప్రతి ఒక్కరికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గుర్తుకు వస్తారు అని ఎన్నో దేశాల సంస్కృతి భిన్న సాంప్రదాయలను క్రోడీకరించి రాజ్యంగాన్ని వ్రాసారు. అని తెలిపారు. అనంతరం అందరి చేత భారత రాజ్యంగ సంవిధానమును అందరి చేత చదివించడం జరిగినది. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఆర్జీ.1 ఏరియా ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ రాజు, అధికారుల ప్రతినిది , శ్రావణ్ కుమార్, ఇతర అధికారులు, ధన లక్ష్మి భాయి, మోహన్ రావు, అఫ్రీన్ సుల్తాన్, సురేష్, లక్ష్మిరాజు, వేణు, హనుమంతరావు, సాంబశివరావు, వీరారెడ్డి, చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.